# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 28, మార్చి 2024 16 పేజీలు


## సమ్మర్ క్యాంపులో వాలంటీర్లకు అవగాహన కల్పించండి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమ్మర్ క్యాంప్‌ల ద్వారా విద్యార్థులకు సరైన గైడెన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 37

సహర్

ఉ॥ 04 : 57

# నెత్తురోడిన దండకారణ్యం



2లో...

- ఆరుగురు నక్సల్స్ మృతి
- డిప్యూటీ కమాండర్‌తో సహా ఇద్దరు మహిళా నక్సల్స్
- కొనసాగుతున్న కోబ్రా బలగాల గాలింపు
- అప్రమత్తమైన తెలంగాణ పోలీస్ యంత్రాంగం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్, బీజాపూర్ జిల్లా బాసాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిప్పూర్‌బట్టి, తాల్పేరు నది అటవి ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున కొ బ్రా 210, 25, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలకు మావోయిస్టు ప్లాటూన్ నక్సలైట్లకు మధ్యన జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు ప్లాటూన్‌కు చెందిన డిప్యూటీ కమాండర్ నగేష్, అతని భార్య సోనీలతో పాటు నలుగురు నక్సల్స్ ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. మూడు రోజుల క్రితం హోలీ పండుగ నాడు బాసాగూడ గిరిజన తండాలో పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నారని, ముగ్గురిని ఆ తండాలో నక్సల్స్ కాల్చి చంపారు.



2 లో..

# ఉపాధి కూలీలకు రక్షణ ఏది..?

- నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పించని అధికారులు
- వడదెబ్బ నుండి కాపాడేందుక చర్యలు తీసుకోవాలి

కోనరావుపేట, ప్రభాతవార్త: సొంత ఊరిలోనే కూలీలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను పూర్తిగా నిరోధించేందుకు ఈ పథకం ద్వారా కూలీలకు ఉపాధిని కల్పించింది. అయితే ప్రారంభంలో ఉపాధి కూలీలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు కల్పించింది. ప్రస్తుతం వాటిని ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైంది.

## తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడండి



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: అసలే వేసవి కాలం.. గ్రామాలకు వెళ్ళండి.. ప్రజలతో మమేకమై.. తాగునీటి సమస్యలు తెలుసుకోండి.. ఎక్కడ ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోండి.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తాగునీటి సరఫరాపై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఫీల్డ్‌కు వెళ్ళండి.. సమస్య తెలుసుకోండి
- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం

2లో...

## ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖ ఉద్యోగులకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.



16లో...

## మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.



# ఉపాధి కూలీలకు రక్షణ ఏది..?

మొదటి పేజి తరువాయి..

నిత్యం పనులు జరిగే ప్రదేశాల్లో పర్యవేక్షించాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో పని ప్రదేశాల్లో కూలీలు పడుతున్న కష్టాలను చూసే వారే కరువయ్యారు. క్షేత్రస్థాయిలో పనులు చేయించాల్సిన సిబ్బంది సైతం పని ప్రదేశానికి వెళ్లకుండా సీనియర్ మేటి ద్వారా పనులను కానిస్తున్నారు. ఉదయం పూట వెళ్లిన కూలీలు మధ్యాహ్నం పూట ఇంటికి తిరిగి వస్తున్నారు.పని ప్రదేశంలో సరైనా వసతులు లేకపోవడంతో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా జిల్లాలో వడదెబ్బతో పలువురు అవస్థలు పడుతున్నా సంఘటనలు ఉన్నాయి. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలు ఉండగా, అందులో జాబ్‌కార్డులు 11154, అందులో ఎస్సీలు 6403, ఎస్టీలు 1454,ఇతరులు 15708 ఉండగా, మొత్తం కూలీలు 23565 మంది కూలీలు ఉన్నారు. ఇందులో మహిళలు 11679 మంది ఉన్నారు. ఉపాధి కూలీల పనులకు వెళ్లుతున్నా వారిలో 7903 జాబ్ కార్డులు ఉండగా, ఎస్సీలు 3362, ఎస్టీలు 1183, ఇతరులు 8393, మహిళ కూలీలు 7440 ఉండగా, మొత్తం కూలీలు 12938 ఉపాధి పనులు చేస్తున్నారు. గతంలో మామిడిపల్లి గ్రామంలో ఉపాధి కూలీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరికొన్ని గ్రామాల్లో పనులు చేస్తున్న సమయాల్లో కూలీలకు గాయాలైనా సంఘటనలు ఉన్నాయి. వేసవిలో మార్చి నుంచి జూన్ రెండో వారం సరైనా వసతులు కల్పించాల్సి ఉంటుంది. లేకుంటే వడ దెబ్బకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు. రెండు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలకు పని ప్రదేశాల్లో టెంట్‌లు లేకపోవడంతో ఎండలోనే సేదతీర్చుకునే పరిస్థితి నెలకొంది. ఉపాధి కూలీలు భోజనం చేయడానికి,అలసటగా ఉన్న సమయంలో సేదతీరడానికి ప్రభుత్వం టెంట్లను



పంపిణీ చేసింది. వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది పని ప్రదేశాల్లో ఏర్పాటు చేసేవారు. గత ఏడేళ్ల నుంచి వాటి పంపిణీని ప్రభుత్వం మరిచిపోవడంతో కూలీలకు శాపంగా మారింది. ఈ యేడాది ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడిస్తుండడంతో కూలీల్లో ఆందోళన కలుగుతోంది. పని ప్రదేశాల్లో కూలీలు పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు చేతి,కాలికి గాయాలైతే ప్రథమ చికిత్స చేయడానికి ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద మెడికల్ కిట్ అందుబాటులో ఉండేది. కానీ 2015-16 నుంచి మెడికల్ కిట్ల పంపిణీని నిలిపివేశారు. ఈ కిట్టులో అయోడిన్ సీసా, బ్యాండేజ్,దూది, ఓఆర్‌ఎస్ ప్యాకేట్లు, ఆయా రకాల టాబ్లెట్స్ ఉండేవి. కానీ ప్రస్తుత పరిస్థితిలో కూలీలకు మెడికల్ కిట్టులను సమకూర్చడం లేదు. అదేవిధంగా దూరంగా వెళ్లి పనులు చేసే కూలీలకు ప్రయాణ భత్యం కింద చార్జీలు, పని చేసే సమయంలో దాహార్తి తీర్చుకునేందుకు నీటి సౌకర్యం ఏర్పాటు చేసేవారు. కాని వాటిని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో కూలీలు ఇంటి నుంచి బాటిళ్లలో వెంట తీసుకవెళ్లుతున్నారు. ఉపాధి పని చేసే కూలీలు ఉపయోగించే పరికరాలను సైతం ప్రభుత్వం ప్రారంభంలో సమకూర్చుతుండగా, ప్రస్తుతం ఆ ఊసే లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కూలీలకు పార, తట్ట, గడ్డపారలను పంపిణీ చేశారు. తర్వాత వాటిని పంపిణీ చేయడం మరిచిపోవడంతో కూలీలు సొంతంగా పరికరాలను కొనుగోలు చేసుకోని, వనికి తీసుకవెళ్లుతున్నారు. పరికరాలకు మరమ్మతులు చేసే చార్జీలను సైతం మొదట్లో కూలీలకు ప్రభుత్వం అందజేసింది. కానీ ప్రస్తుతం వాటిని కూడా మంజూరు చేయకపోవడంతో అదనపు భారం కూలీల మీద పడుతోంది. పని చేసే సమయంలో కనీస సౌకర్యాలు కల్పించి, కూలీలు కష్టాలు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కూలీలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



# నెత్తురోడిన దండకారణ్యం

మొదటి పేజి తరువాయి..



మూడు రోజుల క్రితం హోలీ పండుగ నాడు బాసాగూడ గిరిజన తండాలో పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నారని, ముగ్గురిని ఆ తండాలో నక్సల్స్ కాల్చి చంపారు. ఆనాటి నుండి అప్రమత్తమైన ఆంటీ నక్సల్స్ పోలీస్ బలగాలు మూడు గ్రూపులుగా విడిపోయి జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో తాల్పేర్ నది అటవి ప్రాంతంలో ప్లాటూన్ నక్సల్స్ పోలీసులకు తారాస పడడంతో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య కొన్ని గంటలపాటు ఎదురుకాల్పులు జరిగినట్లు బీజాపూర్ ఎస్పి జితేందర్‌కుమార్ యాదవ్, కోబ్రా, సిఆర్‌పిఎఫ్ అధికారులు వెల్లడించారు. ఎదురుకాల్పుల అనంతరం పోలీసు బలగాలు గాలింపులు చేపట్టగా ఇద్దరు మహిళా నక్సలైట్లతో పాటు నలుగురు నక్సలైట్లు ఎదురుకాల్పుల్లో మృతి చెందినట్లు పోలీస్ అధికారులు ధృవీకరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో బుధవారం సాయంత్రం వరకు సర్చ్ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. పోలీస్ బలగాలలో ఎలాంటి నష్టం జరగలేదని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. మృతి చెందిన నక్సలైట్లలో ప్లాటూన్ కమాండర్ నగేష్, అతని భార్య సోనీ, గంగి ఎసియం, అయుతు ప్లాటూన్ సభ్యుడు, మిలిషియా కమాండర్ సుక్కా, డివిజన్ మిలిషియా వికాష్, మిలిషియా సెక్ కమాండర్ ముక్కలు ఆరుగురు మృతి చెందినట్లు స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు పేర్కొన్నారు. మృతి చెందిన నక్సలైట్ల వద్ద నుండి పెద్ద మొత్తంలో ఆయుధాలు, రెండు ఆధునాతన పిస్టల్, సిఆర్‌పిఎఫ్ డిఆర్‌జి బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతి చెందిన వారందరు బీజాపూర్ దండకారణ్యంలోని ప్లాటూన్ నెం.10కు చెందినవారని పోలీసులు



పేర్కొన్నారు. ప్రతియేట నక్సలైట్లు ఫిబ్రవరి 15వ తేది నుండి జూన్ 10వ తేది వరకు ప్రతియేటా వేసవి కాలాన్ని నాలుగు మాసాల పాటు అడవిలో ఆకుల రాల్చే ఈ కాలాన్ని కరువు కాలంగా పరిగణిస్తారు. దండకారణ్యంలో వారి జీవన మనుగడ నిత్యం ఒక గండంగా కొనసాగుతూ ఉంటుంది. వాగులు, వంకలు, చెలిమలు, తాగునీరు దొరికేచోట పోలీసులు మాటువేయడం, శత్రువులు తాగు నీటిలో విషం కల్పడం వంటివి అనేక అవంతరాలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలోనే నక్సలైట్లు ప్రతియేట వేసవిలో (టిసిఓసి) ట్రాక్టికల్ కౌంటర్ ఆఫెన్సివ్ క్యాంపెయిన్‌ను ప్లాటూన్ నక్సల్స్ బలగాలు నిర్వహిస్తుంటారు. ఈ సమయంలోనే నక్సలైట్లు శత్రువులుగా పరిగణించబడే వారిని హతమారుస్తూ, వారి కార్యకలాపాలను కొనసాగిస్తారని సంఘటన స్థలంలో పోలీస్ అధికారులు మీడియా ప్రతినిధులకు తెలిపారు. పోలీస్ డిఆర్‌జీ, కోబ్రా, సిఆర్‌పిఎఫ్, ఉమ్మడి బలగాలు, యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నారు. హతమైన నక్సల్స్ మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ అధికారులు పోస్టుమార్టం నిర్వహించి, సమీపాన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల మార్చరీలకు తరలించారు. ఒక్కసారిగా నక్సలైట్లు హోలీ పండుగ నాడు ఇన్‌ఫార్మర్లను హతమార్చడాన్ని అక్కడి పోలీస్ బలగాలు శాంతిభద్రతల సమస్యగా తీవ్రంగా పరిగణలోకి తీసుకుని, జాయింట్ ఆపరేషన్ చేసి, నక్సలైట్లకు సవాల్‌గా విసిరారు. బాసాగూడ ఈ ఎన్‌కౌంటర్ చత్తీస్‌ఘడ్, తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్ ప్రాంతాలలో పోలీస్ యంత్రాంగాన్ని ఒక్కసారిగా అప్రమత్తం చేసింది. మృతి చెందిన వారంత చత్తీస్‌ఘడ్ ప్రాంతానికి చెందినవారేనని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఏదిఏమైనప్పటికి బాసాగూడ ఎన్‌కౌంటర్ మావోయిస్టు పార్టీకి తీరని నష్టం కలిగించింది.

# తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడండి

మొదటి పేజి తరువాయి..



బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తాగునీటి సరఫరాపై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలతో పాటు పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి 210 అత్యవసర పనులు చేపట్టేందుకు వివిధ గ్రాంట్ల కింద రూ.5.08 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో చేపట్టిన బోర్ వెల్స్, పంపుసెట్లు మిగతా అత్యవసర మరమత్తు పనులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. ఎల్ఎండి రిజర్వాయర్‌లో రోజురోజుకు నీటి నిల్వలు తగ్గుతున్నాయని, ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని పేర్కొన్నారు. పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధా చేయవద్దని సూచించారు. అధికారులు ఎలాంటి ఆటంకాలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సమ్మర్ క్యాంపులో
# వాలంటీర్లకు అవగాహన కల్పించండి

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యూకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో భారత్ దేఖో టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజూ ఉదయం 9గంటల నుంచి 11 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. సమ్మర్ క్యాంప్‌ను వినియోగించుకొని వాలంటీర్లు విద్యార్థులకు చదువుల పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇవ్వాలని అన్నారు. సమ్మర్ క్యాంప్‌లో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పిఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎంఈవోలు, టీచర్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల నివారణకు
# పటిష్ట చర్యలు

మొదటి పేజి తరువాయి..

2023 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలో 6 మంది మాతృమూర్తులు మరణించడం జరిగిందని, దీనికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రి, రామగుండంలో వైద్య కళాశాల, వైద్య రంగంలో ప్రభుత్వ పరంగా నూతన వైద్యుల నియామకం, సౌకర్యాల కల్పన చేసినప్పటికీ 6గురు మహిళలు చనిపోవడానికి గల కారణాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగిన పొరపాట్లు, భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. గర్భిణులకు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని, మొదటి, రెండవ త్రై మాసంలో వైద్య అధికారితో, మూడ, నాల్గవ త్రైమాసంలో పరీక్ష చేయాలని అన్నారు. గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నట్లు అనుమానం ఉన్నచో సంబంధిత నిపుణులచే పరీక్ష చేయాలని అన్నారు. ఆశాలు, ఎఎన్ఎంలు, అన్ని గర్భిణీ స్త్రీలచే సమన్వయం చేసుకొని వారికి తోడుగా ప్రసూతి కేంద్రంకు వెళ్లాలని, మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జడ్పి సిఇఒ కె.నరేందర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృపాబాయి, డాక్టర్ వాణిశ్రీ, గైనకాలజిస్టులు డాక్టర్ అరుణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్రవంతి, ప్రైవేట్ గైనిక్ వైద్యులు, డాక్టర్ విజయ, వివిధ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిష్మతి విద్యార్థి మృతదేహం లభ్యం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల నుండి ఈ నెల 1 న ి బయటికి వెళ్ళి అదృశ్యమెన ఎనగంటి అభిలాష్ 20 మృత దేహం లభ్యమైనట్లు ఎల్ యం డి పోలీస్‌లు తెలిపారు. తిమ్మాపూర్ సీఐ స్వామీ ,ఎల్ యం డీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల ఒకటో తేదిన జ్యోతీష్మతిఇంజనీరింగ్‌కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న ఎనగంటి అభిలాష్ 20 కళాశాల హాస్టల్ నుండి అదృశ్యమైనట్లు తండ్రి ఎనగంటి శ్రీనివాస్ ఈ నెల 3 న ఎల్ యం డీ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి అప్పటి నుండి ఇప్పటి వరకు పలు కోణాల్లో ధర్యాప్తు చేయగా బుధవారం మహాత్మనగర్ శివారులోని జ్యోతీబాపూలే పాఠశాలసమీపంలోని గవ్వ రవిందర్‌రెడ్డి వ్యవసాయ బావిలో మృత దేహాన్ని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా బట్టలు ,సెల్ పోన్ ఆదారంగా అభిలాష్ మృత ౕదేహాన్ని తల్లిదండ్రులు,బందువులు గుర్తించారు. వెంటనే అక్కడి నుండి అబిలాష్ మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై చేరాలు తెలిపారు. అభిలాష్ మృతి పై అనుమానాలు ఉన్నట్లు తండ్రి ఫిర్యాదూ చేయగా ఆ కోణంలో దర్యాప్తు చేస్తామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం చేసింది బిఆర్ఎస్

**-కేటీఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిది**

**-గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**



**ప్రభాతవార్త-బాలసముద్రం:**
రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం బిఆర్ఎస్ చేసిందని ఫోన్ ట్యాపింగ్ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని కేటీఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ సత్యం కాన్వెన్షన్ హాల్‌లో బిజెపి వరంగల్ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, ఎమ్ఐఎం ఒక్కటి అని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందింది. ఇప్పుడు అదే ఎంఐఎంతో కాంగ్రెస్ వంత పడుతుందన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి భారీ మెజారిటిలో గెలుస్తుంది. ఆరూరి రమేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. మోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి ప్రపంచం చూస్తుంది. మోడి నాయకత్వంలో ఈ సారి 400 సీట్లు దాటడం ఖాయం. వరంగల్‌లోను బిజెపి ఎంపీగా కచ్చితంగా గెలుస్తాం. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజిపేట వ్యాగన్ పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ వచ్చింది. ఇంకా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, మామునూర్ ఎయిర్‌పోర్టు ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతాం. ఎస్సీ వర్గీకరణ మోడీతోనే సాధ్యమన్నారు. దేశంలోని అన్ని వర్గాలు మోడి నాయకత్వంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. 1984లో బిజెపి 2 సీట్లు గెలిచినప్పుడు. వరంగల్ ఒకటే. మళ్లీ ఇప్పుడు 2024లో 400 సీట్లలో ఒకటిగా ఉంటంది. మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున గెలిచింది. బిఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ వేసారు కానీ కాంగ్రెస్ మీద ప్రేమతో కాదన్నారు. కానీ కాంగ్రెస్ పాలన కూడా బిఆర్ఎస్‌లాగే ఉందన్నారు. అదుకే ఈ సారి మోడి పాలనకు ఓటు వేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న మోడికి ప్రజలు ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డా.టి.రాజేశ్వం ౕరావు, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్‌గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గురుమూర్తి, శివకుమార్, రావుల కిషన్, రత్నం సతీష్‌షా, మురళీధర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమాం ౕస్వామి, కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పి.జయంత ౕలాల్, కొండి జితేందర్‌రెడ్డి, దేషిని సదానంద ౕంగౌడ్, బాకం హరిశంకర్, పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికారులను ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎంల) పనితీరుపై బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదిన ఈవీఎంల (కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్) పనితీరు, ఏ విధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అ వ గా హ న కల్పించారు. సెక్టార్ అధికారులను మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి ప్రత్యక్ష అవగాహనను కల్పించారు. ఈ కార్యక్ర మంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేషన, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్‌రెడ్డి, రవి, రాంబాబు, పృధ్వి, శివకోటి, శ్రీధర్, పాల్గొన్నారు.



## వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

### మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి

**నూతనకల్,27మార్చి,ప్రభాతవార్త:**
మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయా గ్రామ పంచాయతీలలో ఉన్న బోర్లను, చేతి పంపులను పరిశీలించి నీటి ఎద్దడి ఉన్న గ్రామ పంచాయతీలలో అద్దె బోర్లు తీసుకోవాడానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, పంచాయతీ కార్యదర్శులు శర్మ, ఫరూక్, అనిల్, సత్యవతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తవహించాలి

### సిఐ డి.శ్రీను



**నూతనకల్,27మార్చి,ప్రభాతవార్త:**
ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్క వాహనదారుడు జాగ్రత్త వహించాలని తుంగతుర్తి సిఐ డి.శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహ ించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలను ,మోటార్‌బైక్‌లను ఇవ్వకూడదని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు. కొత్తవారినుండి వచ్చే ఫోన ౕకాల్స్ ను, ఓటిపి చెప్పమని అడిగేవారికి ఓటిపిలు చెప్పవద్దని, అలాంటి కాల్స్ వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. యువత పక్కదారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తవహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు, పోలీస్ సిబ్బంది విజయ్, వెంకటేశ్వర్లు, కె.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**త్రిపురారం,27మార్చి,ప్రభాతవార్త:**
రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ గాజుల ప్రమీల ఎస్ఐ కైగూరి వీరశేఖర్‌తో కలిసి పరిశీలించారు. మండలంలోని రాగడప తదిత గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి మౌలిక వసతులపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ర్యాంప్‌ల ఏర్పాటు తదితర వసతుల కల్పనపై క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలను ఆరు రూట్లుగా విభజించి రూట్ మ్యాప్‌లవారిగా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు

## సెల్‌ఫోన్ అప్పగింత



**త్రిపురారం,27 మార్చి,ప్రభాతవార్త:**
పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకు ంది. వి వరాల్లోకి వెళితే మండల ంలోని రాగడప గ్రామానికి చెందిన పోలేపల్లి నాగయ్య సో మవారం మద్యాహ్నాం పనులు ముగి ంచుకుని ఇంటికి వస్తుండగా, తన సెల్ ఫోన్ ఎక్కడో పడిపోయినట్లు ఆ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విచారించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా గ్రామంలో సెల్‌ఫోన్ ఉన్న ప్రదేశాన్ని కనిపెట్టి ఫోన్ సా ్వధీన ౕపరుచుకుని స్టేషన్‌లో బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్ తీసుకురావడంలో సహకరించిన సిబ్బంది ఇబ్రహీంను అభినందించారు.

# కోరుట్ల వార్త

# ఘనంగా ఉంజల్ సేవా



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆదర్శనగర్‌లోని శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి దేవతా ద్వాహన, ద్వాదశారాధన, సప్తవరణములు, ఏకాంత సేవా చేపట్టారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అర్చక స్వాములను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్-సుభద్ర మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూశామని, ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు, అర్చకులకు ఆలయ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనచారి, శ్రీనివాసాచార్యులు, శివకుమారాచార్యులు, మాధవచార్యులు, శ్రీకాంతాచార్యులు, చౌటుకూరి అంజయ్యగౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య, చందు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి సింగిల్ విండో డైరెక్టర్లు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం మహదేవస్వామి ఆలయ చైర్మెన్, సింగిల్ విండో డైరెక్టర్లు పిట్టల నరేష్, వాలెపు రాజేష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థి గెలుపుకై పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, ఉపాధ్యక్షుడు నయీం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, నాయకులు బోయినిపల్లి సత్యంరావు, ఆడెపు మధు, గుర్రాల ప్రవీణ్, మా ్యకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, అక్బర్, సోగ్రాభీ, అశోక్, కిశోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఇఫ్తార్ విందు



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని 21 వార్డులో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్రమాసమని, ఈ మాసంలో ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థిస్తారన్నారు. రాబోయే రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ బీఆర్‌ఎస్, కార్యకర్తలు, ముస్లీం నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చి 1న జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ముత్తుట్ ఫైనాన్స్, స్పందన ఫైనాన్స్, మెడిప్లస్ మరియు అమెజాన్ వంటి కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. 2018 నుండి 2023 డిగ్రీ పూర్తయిన అభ్యర్థులు మరియు ఈ సంవత్సరం తృతీయ సంవత్సరపు విద్యార్థులు కూడా అర్హులని వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు నాల్గు ప్రతుల జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9491598584, 8500825230 నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

## 8వ వార్డులో ఇఫ్తార్ విందు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 8వ వార్డులో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేయగా, అందులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ముస్లీంలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్ర మాసమని, ఈ మాసంలో ముస్లీంలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారన్నారు. అనంతరం పలువురు ముస్లీం నాయకులకు పండ్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు ఎలేటి మహిపాల్‌రెడ్డి, నేమూరి భూమయ్య, ఖయ్యూం, ఖలీల్, వసీం, నజీయొద్దీన్, అన్వర్, సోగ్రాభీ, రిజ్వాన్, చాంద్, మసూద్, హఫీజ్, రఫియొద్దీన్, సిద్దిక్, మసీద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం కోటి 11,73 లక్షలు



మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని వివిధ హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా 48 రోజులకు గాను ఆలయంలో గల 12 హుండీలను విప్పగా అందులో నగదు ఒక కోటి 11,7329 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా భక్తులు వివిధ కానుకల రూపంగా సమర్పించిన వాటిలో బంగారం 74 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోల 500 గ్రాములు, 40 విదేశీ కరెన్సీలు కూడా సమర్పించుకున్నట్లు అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్, వరంగల్ ఉప కమీషనర్ పరిశీలకులు సంజీవ రెడ్డి, కొండగట్టు ఆలయ ఏఈఓ వై. అంజయ్య, సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ, సునీల్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చాడ రజిత నియామకం

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలుగా చాడ రజిత కొండల్ రెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా భాజపా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల యువ ఎ ప్రదీప్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నిర్వహింపస్తున్న పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో 329 గేదెలకు 16 ఆవులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈకార్యమానికి ముఖ్యఅతిథిగా నియోజవర్గ ప్రోగ్రామ్ స్పెషల్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ జి. బక్కయ్య,వెటర్నరి లైవ్ స్టాక్ అధికారి కందుకూరి పూర్ణచందర్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాడి గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహించునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి లైవ్ స్టాక్ అసిస్టెంట్ దేవేందర్,వెటర్నరి అసిస్టెంట్ అత్తర్ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని పద్మశాలీ కళ్యాణ భవనంలో కరీంనగర్ మెడికవర్ ఆస ్పత్రి ఆధ్వర ్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు బిపి, షుగర్, ఈసీజీ, 2డీ-ఈకో వంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రావణ్ మాట్లాడుతూ ఎంతో ఖరీదైన గుండె పరీక్షలను ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ పరీక్షల ద్వారా గుండెకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా వెంటనే తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస ్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ సిబ్బంది చం ద్రశేఖర్, కుంబాజి సాయితేజ, పద్మశాలీ సంఘ నాయకులు రుద్ర శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, ఎక్కల్‌దేవి నవీన్, ముల్క ప్రసాద్ , గడ్డం మధు, రాజగంగాధర్, రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సహకార మహాజన సభ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ గురువారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో జరుగనున్నట్లు కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు. నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అధ్యక్షతన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి నిర్వహించే మహాజన సభలో డైరెక్టర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్తర దిగ్యాత్ర మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం

**ధర్మపురి, ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు దేవాలయాన్ని దర్శించుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్తర దిగ్యాత్రలో భాగంగా సాయంత్రం వేళలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్సవ మూర్తులను దేవాలయం ఏర్పాటు చేసిన పల్లకిపై ఆశీనులను చేశారు. అనంతరం పూలమాలలతో అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మంగళ వాయిద్యాలతో స్వామివారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ ఉత్తరం వైపు గల ఉసిరిక వాగు వద్దకు వెళ్లారు. అంతకుముందే అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారిని ఆశీనులను చేశారు. తదుపరి అర్చకులు, వేద పండితులు మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారిని తిరిగి దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఊరేగింపు సమయాల్లో మహిళ భక్తులు స్వామివారికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




జగిత్యాల వార్త
జగిత్యాల, సారంగపూర్, బీర్‌పూర్, మల్యాల, కొడిమ్యాల, భీమారం

## దీర్ఘకాలిక రుణాలు మంజూరు పత్రాలు అందజేత



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**
కొడిమ్యాల మండలం పూడూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ బండ రవీందర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రుణాల వసూళ్లు, సంఘ ఆర్థిక లావాదేవీలు పరిశీలన పలువిషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా 7 గురు సభ్యులకు గాను 42 లక్షల దీర్ఘకాలిక ఋణముల మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామనపల్లి రమేష్, డైరెక్టర్లు గోగురి నాగభూషణంరెడ్డి, కదారి మల్లేషం, నోముల శ్రీనివాస్‌రెడ్డి, బండ మహేందర్‌రెడ్డి, బండ నరసింహారెడ్డి, సిబ్బందిరైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**సారంగాపూర్, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల అర్పపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు బదినేపల్లి మల్లయ్య, అప్పం సంతోష్, వీరు మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలక వర్గానికి ఘన సన్మానం



**తంగళ్ళపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-**
తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామ ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరి రామచంద్రం, డైరెక్టర్ కూనవేని పరుశరాములు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జంగంపల్లి శేఖర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు భీమరి రాములు, మాచర్ల దేవయ్య, భీమరి రాజయ్య, చంద్రయ్య, కనకరాజు , మారుతి, గట్టు అరవింద్, నిమ్మల అజయ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు



**కొడిమ్యాల, ప్రభాతవార్త :**
కొడిమ్యాల ఎస్సై సందీప్ ఇబ్బందితో కలిసి మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని 20 వాహనాలను ట్రిబుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై సందీప్ తెలిపారు.

## ప్రభుత్వ కరువుతోనే రైతులు దీన అవస్థలు : ఎంపీపీ పడగల మానస,

-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న



**తంగళ్ళపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-**
ప్రభుత్వ కరువుతోనే రైతులు దీన అవస్థలు పడుతున్నారని ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్నలు అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని సారంపెల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఎండాకాలంలో కూడా కాళేశ్వరం జలాలతో చెరువులను నింపి గొలుసుకట్టు కాలువల ద్వారా పంట పొలాలకు నీరు అందించారని అనానరు. మండుటెండల్లో కూడా చెరువులు మత్తులు దుంకి పంటలు బాగా పండాయని అన్నారు. ఎండాకాలంలో సైతం తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గోదావరి జలాలు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని వారిని ఆదుకోవాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు సర్వే చేపట్టి ఒక్కో రైతుకు ఎకరాన 25 వేల రూపాయల వరకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులు పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ సర్పంచ్ రమేష్, అనిల్ రెడ్డి, అమర్ రావు, గుగ్గిల ఆంజనేయులు, పరశురాములు, సిలివేరి చిరంజీవి, సుధాకర్, భూమేష్ గౌడ్, రైతులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పెన్‌పహాడ్, 27మార్చి, ప్రభాతవార్త:**
అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ షాబొద్దీన్ గత కొద్దిరోజుల క్రితం మరణించారు. బుధవారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించినవారిలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌రావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండల కేంద్రంలో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. మహాలక్ష్మి, సార్లమ్మ, ముత్యాలపోచమ్మ, బంగారు పోచమ్మ అమ్మవార్లను ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లను ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు బట్టపల్లి పోతారం గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు ఆకుల రాజిరెడ్డి, కొక్కు గంగన్న, తోడేటి శేఖర్, ఉరుమల్ల లక్ష్మారెడ్డి, కాలగిరి మధు, ఎలురి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి సహకరిస్తాం.. అభివృద్ధి పేరుతో కట్టడాలు కూల్చివేయవద్దు

- సింగరేణి క్వార్టర్ల కూల్చివేత విరమించుకోవాలని విజ్ఞప్తి
- బాధితులకు బాసటగా కార్మిక సంఘాలు
- సమస్య జటిలం కానుందా అని పలువురు అనుమానాలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని పట్టణ అభివృద్ధి కోసం చేస్తున్న కార్యాచరణ పలు వివాదాలతో వివాదస్పదంగా మారే అవకాశం కనిపిస్తున్నాయి. ఒక కార్పొరేషన్ స్థాయిలో ఉన్న గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో కనీసం సిగ్నల్, లైటింగ్ వ్యవస్థ లేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంత దౌర్భాగ్య పరిస్థితిలో కేవలం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఉంటుందని చెప్పక తప్పదు. ఇది బహిరంగ రహస్యం.

పట్టణ ప్రధాన వ్యాపార కేంద్రంగా చౌరస్తా నుంచి శివాజీ నగర్, లక్ష్మీనగర్, కల్యాణ్‌నగర్, మేదరబస్తీ లాంటి ప్రాంతాలలో వ్యాపారం చేసే వ్యాపారస్తులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం వినియోగదారులకు మాత్రమే కాకుండా సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్ల వెడల్పు కార్యక్రమం కేవలం ఒక వర్గ ప్రయోజనం కాకుండా పట్టణ పరిధిలోకి లక్షలాది ప్రజల బహుళ ప్రయోజనాలు పరిగణలోకి తీసుకోవాలని పలువురు ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

### రోడ్ల వెడల్పు పరిణామాలు...

గోదావరిఖని పట్టణ కేంద్రంలో గత వారం, పది రోజులుగా జరుగుతున్న రోడ్ల వెడల్పు కార్యక్రమంపై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. రోడ్ల వెడల్పు కార్యక్రమంలో అనివార్యంగా కొంత మంది బాధితులు ఉంటారు. ఇక్కడ కూడా చిన్న చితక వ్యాపారస్తులు కొందరు కిరాయిలతో జీవనం కొనసాగించే వారు ఉంటారు. ఇందులో భాగంగానే ఇక్క కూడా కొన్ని కుటుంబాలు బయటకు వచ్చి వారి ఆవేదనలు తెలియజేశారు. ఈ మేరకు స్థానిక గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో 72 సింగరేణి క్వార్టర్ల తొలగింపు నోటీసులు అందుకున్న బాధిత సింగరేణి కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సింగరేణికి చెందిన పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కర్మిక నాయకులు మాట్లాడుతూ రోడ్ల వెడల్పులకు పట్టణాభివృద్ధికి తాము సహకరిస్తాం కానీ జన నివాస ప్రాంతమైన సింగరేణికి క్వార్టర్లను తొలగించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, సర్క్యులర్లు లేకుండా చట్ట విరుద్ధంగా కూల్చివేతలు సరికాదని అన్నారు. తక్షణమే సింగరేణి ఆర్జీ 1 జిఎం 72 క్వార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో ఐక్య కార్మిక పోరాటాలను చేస్తామని వారు తెలిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా రోడ్డు వెడల్పు రెండు వైపులా చేయకుండా కేవలం సింగరేణి క్వార్టర్ల ఇండ్లు అలుసుగా దొరికాయని, ఒకవైపే తొలగించాలన ుకోవడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని వారు అభిప్రాయపడ్డారు. రామగుండం మున్సిపాలిటీలో పాలక వర్గ తీర్మాణం లేకుండా కనీసం స్టాండింగ్ కౌన్సెల్ అనుమతి లేకుండా, టౌన్ ప్లానింగ్ యోచన మాస్టర్ ప్లాన్ లేని మున్సిపల్ ఆర్‌జెడి వరంగల్ అనుమతి లేకుండా, సిడిఎంఎ దృష్టిలో లేకుండా ఈ ఏకపక్షమైన నిర్ణయం అని వారు నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కనీసం కార్మికున్ని సంప్రదించకుండా ఏకపక్షమైన నిర్ణయమని వారు నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కనీసం కార్మికున్ని సంప్రదించకుండా ఏకపక్షంగా తనకు తానే కార్మికున్ని ఇళ్లు ఖాళీ చేయమని, వేరే దగ్గర అంటే దాదాపుగా పదేళ్లుగా ఖాళీ ఉంటూ పాడుపడిన క్వార్టర్‌లను అలాట్‌మెంట్ నిర్ణయించడం కార్మికుని కౌన్సెలింగ్ నిరాకరిచడమే అని, తొలగించాలనుకుంటున్న ఇండ్లలో దాదాపు 90శాతం ఇండ్లు డిపెండెంట్ క్వార్టర్ల వారు ఉన్నారు. డిపెండెంట్ క్వార్టర్లను మార్చరాదనే సింగరేణి సర్క్యులర్‌కు విరుద్ధం కాదా అని వారు ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలైన సిఐటియు నుంచి తుమ్మల రాజారెడ్డి, హెచ్‌ఎంఎస్ నుంచి జక్కుల నారాయణ, బిఎంఎస్ నుంచి ఆకుల హరిణ్, ఐఎఫ్‌టియు నుంచి కృష్ణ, నరేష్, నాయకులు తోట వేణు, నంబయ్య, రామస్వామి, దేవయ్య, జెర్సన్ రాజు, మాజీ కార్పొరేటర్ తోట అనసూర్య, కనకమ్మ, సరిత తదితరులున్నారు.




## స్వీప్ కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పీ.ప్రావీణ్య

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఓటర్లను చైతన్య పరుచుటకు రూపొందించిన జిల్లా స్వీప్ కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వీఫ్ కార్యక్రమాల కార్యచరణపై సంబంధిత నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఓటర్లను చైతన్య పరుచుటకు రూపొందించిన కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని ముఖ్యంగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ద వహించి ఓటర్లను ఆకర్షించే విధంగా వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంటుచలకు చర్యలు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో స్వీఫ్ జిల్లా నోడల్ అధికారి భ్యాలక్ష్మి, డిపిఆర్‌వో అయూబ్‌అలీ, డిఈఇఓ వాసంతి, జిఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, డీపివో కల్పన, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిపో ఆదాయం పెంచడానికి ప్రజలందరు కృషి చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ వన్ డిపో ఆదాయం పెంచడానికి కార్మికులందరు కృషి చేయాలని డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు బుదవారం వరంగల్ వన్ డిపోలో ఆర్టీసి కార్మికులకు డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు చేతుల మీదుగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆర్టీసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ డిపో ఆదాయాన్ని పెంచడానికి మరింత కృషి చేయాలని రాభోయే వేసవి కాలంలో మరింత ట్రాఫిక్ దృష్ట్యా బస్సులను కూడా పెంచడానికి ప్రయత్నిస్తున్నామని ఇదే సందర్భంలో ఆదాయాన్ని పెంచి మన డిపోకి మంచి పేరు తేవాలని ఆదాయం పెరిగితే కార్మికులకు మరింత లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మజ్జిగ వితరణ కార్యక్రమం వేసవికాలం మొత్తం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, సూపర్‌వైజర్లు కండక్టర్లు,డ్రైవర్లు, మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిరిసిల్ల రాజయ్య

హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నాడు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంంలో గుట్ట ప్రాంగణంలోకి చేరుకున్న రాజయ్యను ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ సురేష్, కనుపర్తి రాజు, సాయిచరణ్ పటేల్, వింజమూరి రమణాలు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. వేద పండితుల వేదోచరణల మధ్య ఆలయ ఈవో కిషన్‌రావు రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొంది ఆలయ అభివృద్ధికి కృషి చేశానని, ఇప్పుడు సైతం అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతరాజు ప్రభాకర్, జున్ను రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగట్టు జాతరలో మహా అన్నదానం

హసన్ పర్తి ప్రభాతవార్త:



మూడు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో సక్సేన సేవా సమితి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనుటకు తరలివస్తున్న విశేష భక్తి జనానికి ఉడతా భక్తిగా సక్సేన భక్తి మండలి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదే క్రమంలో బుధవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సక్సేనా సేవ సమితి సభ్యులు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సక్సేనా సేవా సమితి సభ్యులు పాపిశెట్టి వెంకటేశం, షట్కూరి సంతోష్, శీలం పృధ్వీరాజ్, కందుకూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరకాల, మార్చి 27, ప్రభాతవార్త

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతుబంధు మాజీ కో ఆర్డినేటర్ బొల్లె భిక్షపతి బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.

## నేడు సర్వ సభ్య సమావేశం ఏర్పాటు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ది విశాల సహకార బ్యాంకులో నేడు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, కార్యదర్శి జానగాని తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మహాసభలో 29.09.2023 తీర్మానం ఆమోదించుట గురించి 2024 జవ ంగా పత్రికకు తెలియజేశారు.

# పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

**-ఆర్‌డిఓ హనుమా నాయక్**

**రామగిరి-ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై మంథని ఆర్‌డిఓ హనుమా నాయక్ బుధవారం రామగిరి లోని జేఎన్‌టియుహెచ్ యూనివర్సిటి కళాశాల మంథని యందు సమావేశం ఏర్పాటు చేశారు. ఎసిపి లు గోదావరిఖని, రామగుండం, డిఎస్‌పి కాటారం, నియోజకవర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓ లతో మరియు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్‌సభ ఎన్నికలు 2024 షెడ్యూల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యూల్ క్రమము తేది 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి 02-పెద్దపల్లి(ఎస్‌సి) పార్లమెంటరి నియోజకవర్గం మరియు కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. రాష్ట్రం అంతట తేది 13.05.2024 నాడు లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి మంథని నియోజకవర్గంలో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి జిల్లా ఎన్నికల అధికారి పెద్దపల్లి ద్వారా 3 ఫైయింగ్ స్క్వాడ్ టీంలను చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా 3 స్టాటిక్ సర్వేలన్స్ టీంలను వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వేలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై 37 సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నిర్వాహణలో భాగంగా మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయమై మరియు సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల యందు షిఫ్టుల వారిగా పోలీసు సిబ్బంది హాజరు మరియు తనిఖీ విషయమై ఎసిపి గోదావరిఖని, ఎసిపి రామగుండం. డిఎస్‌పి కాటారం వారితో చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం రెండు రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సవిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు.

# కన్నుల పండువగా శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని పచ్చునూర్ గ్రామంలోని శ్రీశ్రీలక్ష్మీనృసింహస్వామి చదుర్థనాల్గవ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలలో భాగంగా బుధ వారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ధర్మపురి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదగోష్టి, విశ్వకేశ ఆరాధన, పుణ్యాఃవచనం, యాగశాల, నిత్యచతుస్థానర్చన, హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాత్రివేళలో శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను రొంటాల జమున లక్ష్మారెడ్డి దంపతులు అందజేశారు. కొండపల్కల జమునసుధాకర్‌రెడ్డి దంపతులు పుస్తెమట్టెలు సమర్పించారు. అనంతరం అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య కళ్యాణం నిర్వహించారు. లక్ష్మీనృసింహస్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో రంగు రంగుల పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అలాగే గురువారం స్వామివారి రథోత్సవం, అన్నదానం, శుక్రవారం మహ పూర్ణాహుతి, చక్ర ఉత్సవం ఆరగింపు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రథోత్సవంలో పాల్గొనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. అన్నదానం కార్యక్రమం రొంటాల జమునలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి సమస్య తల్తెకుండా చర్యలు : ఎమ్మెల్యే సంజయ్



**మెటుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-**

వేసవి ఎండలు దృష్టిలో ఉంచుకుని ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా అదికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కోరుట్ల ఎమ్మెల్యే డా॥కల్వకుంట్ల సంజయ్ పేర్కొ న్నారు 'గుడ్ మార్నింగ్ కోరుట్ల' కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని వెంకట్రావు పేట గ్రామాన్ని బుధవారం ఎమ్మెల్యే సందర్శించి మిషన్ భగీరథ, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అదికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామములో మురికి నీటి కాలువలు మిషన్ భగీదథ పరిశుద్ధ పనులు, రహదారి సమస్యలు పరిశీలించి, స్థానికులను కలిసి పలు అంశాలపై చర్చించారు. మిషన్ భగీదథ పైపులు లికేజీ కాకుండా వెంటనే మరమ్మత్తులు జరపాలని సంబందించిన అదికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలున్న వారిని పరిశీలించి వైద్య సూచనలు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈయన వెంట జెడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్, నాయకులు అధిరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో పశువుల కాపరి మృతి



**మెటుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-**

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో బుధవారం తేనెటీగల దాడిలో పశువుల కాపరి మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పుట్ట ధర్మయ్య (38) అనే వ్యక్తి బుధవారం సాయంత్రం ముత్యంపేట గ్రామ శివారులో బర్లు మేపుతుండగా అకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేయడంతో..ప్రాథమిక చికిత్స చేసిన ఫలితం లేకపోగా ధర్మయ్య మృతిచెందాడు. మృతుని భార్య పుట్ట పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## నిరుపేద యువతి పెండ్లికి సహాయం



**రామగిరి-ప్రభాతవార్త**

మండలంలోని లొంకకేసారం గ్రామానికి చెందిన నాంసాని లక్ష్మి రాజయ్య దంపతులిద్దరు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుమార్తె సుస్మిత నిరుపేద కుటుంబానికి చెంది, తల్లిదండ్రులిద్దరిని కోల్పోయింది. ఈ నెల ఆమె వివాహం 28న జరుగనుండడంతో ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి గంట వెంకట రమణారెడ్డి ఆ యువతి యొక్క ఆర్థిక పరిస్థిని రామగిరి సేవా సమితి సభ్యుల దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి దాతల నుండి 7000 రూపాయలు, మాజీ వార్డు మెంబర్ ఒర్రె స్వరూప సదయ్య 10,000 రూపాయలు మరియు క్వింటల్ బియ్యం యువతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒజ్జ ఓదెలు, కొప్పుల సునీల్, పొట్యాల అంజి, రాజు, కొయ్యడ పరశురాం, మామిడి హరీష్, రంగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**- ప్రజల విజ్ఞప్తి మేరకు తహశీల్దార్ చర్యలు**




**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ రోడ్డు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ సమీపంలో గత కొన్ని రోజులుగా చెత్తా చెదారం నిండి, దుర్ఘంధం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రజలు విజ్ఞప్తి మేరకు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, తహశీల్దార్ ఆర్.సురేష్ వెంటనే స్పందించారు. గ్రామ పంచాయతీ ఈవో రాజుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పారిశుద్ధ్య సిబ్బందితో అక్కడ పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. అంతేగాకుండా వేసవి దృష్ట్యా పశువుల దాహార్తిని తీర్చేందుకు పశువుల తొట్టిలో గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు నింపారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి, పరిష్కరించిన గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, తహశీల్దార్ ఆర్.సురేష్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్‌కు చెందిన చింతోజో బ్రహ్మం గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సేవకుడు దీటి నర్సింహులు బుధవారం మృతున్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొక్క నరసింహులు, మచ్చ కొండయ్య, యాగాల మల్లేశం, నల్ల నర్సయ్య, మల్యాల దేవయ్య, సుంచు శంకర్, ఉపేందర్, సింగారం లింగయ్య, బిస్కె నాంపల్లి, చింతోజో బాలయ్య ఉన్నారు.

# ఆలయ భూమి అన్యాక్రాంతం

- మూడు ఎకరాల భూమిని ఆక్రమించిన అక్రమార్కులు
- పట్టించుకోని అధికారులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** కబ్జాకు కాదేది అనర్హం, కబ్జాదారులు అసైన్డ్ భూములను కాకుండా ఆలయ భూములపై కన్నేశారు. నిత్యం ఆరాధించే నల్ల(మదన)పోచమ్మ ఆలయానికి చెందిన భూమిని కబ్జాదారులు ఆక్రమించుకోవడంతో గుడికి పోవడానికి దారిలేక అవస్థలు పడుతున్న సంఘటన మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామాల ప్రజలకు ఇష్టదైవం, కోరిన కోరికల్ని తీర్చి కొంగుబంగారం, గ్రామాలలో ప్రతి ఇంటింటా ప్రజలు ముక్కోటి దైవంగా ముందుగా మొక్కులు చెల్లించే నల్ల(మదన)పోచమ్మ ఆలయం భూమి అక్రమంగా కబ్జాకు గురై, కొందరు పంటసాగుచేస్తున్న, మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నల్ల(మదన)పోచమ్మ ఆలయాన్ని 50ఏళ్ల క్రితమే నిర్మించారు. వేగురుపల్లి గ్రామానికి చెందిన మందల సుజాతఆగారెడ్డి తమ భూమిని ఆలయానికి విరాళంగా అందజేశారు. లక్ష్మీపూర్ గ్రామంలో భూమి సర్వేనంబర్ 1328/2 లో మూడు ఎకరాల మూడు గుంటలలో నల్లపోచమ్మ దేవాలయం 50ఏళ్లు కొనసాగుతుంది. వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలలోని ప్రజలు నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా ఆలయానికి వస్తున్నారు. ఆలయ భూమి మూడెకరాల మూడు గుంటలు ఉండగా, ఏళ్లు గడుస్తున్న కొద్ది ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. నల్లపోచమ్మ దేవాలయం ప్రభుత్వ భూమి కొందరు కబ్జాకు గురి చేస్తున్నారని, మండల రెవెన్యూ అధికారుల దృష్టికి గ్రామస్థులు తెలిపిన కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నల్లపోచమ్మ దేవాలయానికి మూడెకరాల భూమి ఉన్నప్పటికీ కొందరు ఆ భూమిని దర్జాగా



కబ్జాచేసి వరిపంట సాగుచేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. గత ఆరు మాసాల క్రితం దేవాలయానికి వెళ్ళే రహదారిని కూడా పూర్తిగా కబ్జా చేసి పంటసాగు చేయడంతో దేవాలయానికి వచ్చే భక్తులకు గుడికి దారిలేక పంట పొలాల గట్ల వెంబడి వెళ్తూ భక్తులు అవస్తలు పడుతున్నారు. ఏడాది క్రితం పోచమ్మ దేవాలయం వెళ్లేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను నిర్మించకుండా భూ కబ్జాదారులు అడ్డుకున్నారు. దేవాలయ భూమి కబ్జాపై మండల, జిల్లా అధికారుల దృష్టికి గ్రామస్థులు పలుమార్లు తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండతోనే భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా కబ్జాకు గురైన దేవాలయ భూమిని కబ్జాదారుల వద్ద ఉన్న భూమని దేవాలయానికి కేటాయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను పలు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

**- రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు**

**- ఎడ్ల భద్రయ్య, లక్ష్మీపూర్**



మండలంలోని వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామంలోని ప్రజలు ఇష్టదైవంగా కొలిచే నల్ల(మదన)పోచమ్మ దేవాలయ భూమిని కొందరు కబ్జా చేసి పంటసాగు చేయడంతో ఆలయానికి వచ్చే భక్తులకు రోడ్డులేక పొలం ఒడ్ల వెంట వెల్లవలసిన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన పట్టించుకోవడంలేదని, కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే చేపట్టి హద్దులు పెట్టాలని, ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడలన్నారు.

# శ్రీ సీతరామచంద్ర స్వామిని దర్శించుకున్న ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శ్రీ రామభద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ గ్రామానికి వచ్చిన వొడితల ప్రణవ్ కు గ్రామస్థులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా పూలమాలలతో, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. మర్రిపల్లి గ్రామ గుట్టలో ఉన్న సీతారామచంద్రస్వామిని ప్రణవ్ దర్శించుకున్న అనంతరం అక్కడ ఉన్న మహిళలతో రామ భక్తిపాటలతో కోలాటం ఆడారు. ప్రణవ్ అభిమానులు, మహిళలు సెల్ఫీ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఈ ప్రదేశం అంతా రామనామస్వరంతో మారుమోగుతుందని, ఈ ప్రాంతమంతా పులకించిపోతుందని, రామ భక్తులకు ఉత్సవాలు కన్నుల పండుగగా జరుపుకుంటున్నారని, ఎంతో చరిత్ర కలిగిన శ్రీరామ భద్ర స్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. శ్రీరామభద్ర స్వామి ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతుండగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, రానున్న రోజుల్లో ఈ దేవాలయం పర్యటక కేంద్రంగా తీర్థిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇక్కడికి చాలా మంది భక్తులు వస్తున్నారని ఇక్కడ దేవాలయం కమిటి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు కల్పించినందుకు వారికి అభినందనలు తెలిపారు. వొడితల ప్రణవ్ వెంట చరణ్ పటేల్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య గౌడ్, శ్రీనివాస్, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుమీద దుకాణాలు... పొంచి ఉన్న ప్రమాదాలు

- పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు
- వృదాగా ఉన్న షెడ్లు - రోడ్లపైనే నిత్యం అమ్మకాలు



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా చిరువ్యాపారస్తులు దుకాణాలు నిర్వహించడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని పట్టణవాసులు వాపోతున్నారు. ముందే నిర్మించిన రోడ్డు డివైడర్ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా అగిపోవడంతో ఇరువైపులా రోడ్లు ఇరుకుగా ఉండి మట్టి రోడ్డు ప్రమాదకరంగా మారింది. నిత్యం చిరువ్యాపారస్తులు పండ్లు, కూరగాయలు, చేపలు, మాంసం, తదితర దుకాణాలు నిర్వహించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలకు నిలువ అవుతుంది. ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి పలు అభివృద్ధి పనులకు 33 కోట్లు కేటాయించి పనులు చెపట్టిన అవి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. చిరువ్యాపరస్తుల దుకాణాల ముందు కొనుగోలుదారులు వారి ద్విచ్ఛక్ర వాహానాలను కార్లను నిలుపడంతో రోడ్డు ఇరుకుగా మారి, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నిర్మించిన డివైడర్‌కు ప్రమాద సూచికలు సూచించక పోవడంతో యూ టర్న్ తీసుకునే రోడ్లలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణంలోని వారసంతా నిర్వహించే ప్రదేశంలో మున్సిపల్ ఆద్వర్యంలో నిత్యం కూరగాయలు విక్రయించే షెడ్లను లక్షలు వెచ్చించి నిర్మించి సుమారు రెండు సంవత్సరాలు గడిచిన వాటిని ఇప్పటివరకు వినియోగం లోకి తీసుకుని రాలేదు. రోడ్డుపై అమ్మకాలు జరిగే సమయంలో పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో కరీంనగర్ నగరంలో రోడ్లపై పలువురు వ్యక్తులపై వాహానాలు దూసుకెళ్లిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎన్‌టిఆర్ చౌరస్తా వరకు రోడ్లపైనే అమ్మకాలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. బారీ ప్రమాదాలు జరగకముందే అదికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

వార్త కథనానికి స్పందన

## అక్రమ సంబంధం పెట్టుకున్న ఎస్ఐ సస్పెండ్

**ఇబ్రహీంపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** మహిళా ఫిర్యాదురాలితో అక్రమ సంబంధం పెట్టుకున్న జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేసన్ ఎస్‌ఐను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎవి రంగనాధ్ ఉత్తర్వులు జారీ చేసారని జగిత్యాల జిల్లా ఎస్పీ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఈ నెల 25న "హే రాములు ఇదేందయ్యా" కథనం ప్రభాత వార్తలో ప్రచారం కాగా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. విచారణ అనంతరం సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మహిళా తన భర్త గత రెండు సంవత్సరాలుగా వేధింపులకు గురి చేస్తున్నట్లుగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఇదే పోలీస్ స్టేషన్‌లో సస్పెండ్‌కు గురైనా ఎస్ఐ రామయ్య కూడా విధులు నిర్వహిస్తుండంతో సదరు బాధిత మహిళాతో పరిచయం అయింది. బాధితురాలికి తగు న్యాయం చేస్తానని నమ్మించి ఆమెతో పరిచయం పెంచుకోవడంతో పాటు సదరు మహిళ ఫోన్ నంబర్ తీసుకొని ముచ్చటించడంతో పాటు ఆమెతో ఎస్ఐ రామయ్య అక్రమ సంబంధం కొనసాగించాడు. తాను బందోబస్తూ విధులు నిర్వహించే ప్రదేశానికి సదరు మహిళను పిలిపించుకొని బందోబస్తు నిర్వహించే పరిసర ప్రాంతాల్లో మహిళతో ఏకాంతంగా గడిపేవాడిని విచారణలు తినడంతో ఎస్ఐని సస్పెండ్ చేస్తూన్నట్లుగా మల్టీ జోన్ 1 ఐజీ ఎవి రంగనాధ్ సస్పెండ్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

## ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా న్యాయమూర్తి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 32 ఈ సేవా కేంద్రాలను చీఫ్ జెస్టిస్ ఆఫ్ ఇండియా డాక్టర్ డి.వై.చంద్రచుడ్ వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. అందులో భాగంగా రంగంపల్లిలోని జిల్లా న్యాయ స్థానంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ ఈ సేవా కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్‌మాట్లాడుతూ ఈ సేవా కేంద్రం యొక్క పని తీరు, ఉపయోగాలను వివరించారు. ఈ సేవా కేంద్రం వల్ల ప్రతి ఒక్కరికి సేవలు అందించేలా చూడాలని కోరారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఆర్డీఓ ఆనంద్‌కుమార్

**కోరుట్ల, ప్రభాతవార్త :** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ ఆనంద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి విద్యార్థులు, యువ ఓటర్లు, మహిళలు పాత బస్టాండ్ వరకు ర్యాలీతో పాటూ 5కే రన్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు తమ బాధ్యతని ప్రతి ఒక్కరు విలువైన ఓటును మంచి నాయకునికి వేసి గెలుపించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని కోరుట్ల నియోజకవర్గంలో ఓట్ల శాతాన్ని పెంచాలని కోరారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, కమీషనర్ బట్టు తిరుపతి బీఎల్‌ఓలు, మున్సిపల్ ఆర్పీలు, రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మీడియా సెంటర్ ప్రారంభం



**కరీంనగర్, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్(ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకే మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పెయిడ్ న్యూస్‌ను గుర్తించడంతో పాటు ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోషల్ మీడియాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. శాటిలైట్ ఛానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్త పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్‌ఓ పవన్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్‌కుమార్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్.శ్రీధర్, ఏపీఆర్‌ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, డీఐఓ శివ రాములు, అధికారులు ఉష, సిబ్బంది శ్రీధర్, రాజ్‌కుమార్, రాంబాబు, శ్రీధర్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్‌లో క్యాన్సర్‌కు అధునాతన చికిత్స



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బ్లడ్ క్యాన్సర్, బ్లడ్ డిజార్డర్స్ అదేవిధంగా వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు యశోధ హాస్పిటల్స్ అధునాతన చికిత్స పద్ధతుల్లో వైద్యం అందిస్తున్నామని సీనియర్ హెమటలజిస్ట్, బియంటి స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వర్ అన్నారు... బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్‌లో ప్రెస్ మిట్ నిర్వహించి వివిధ రకాల క్యాన్సర్లు వాటికి సంబంధించిన చికిత్స పద్ధతులపై డాక్టర్ గణేష్ జైషేత్వర్ అవగాహన కల్పించారు. సమాజంలో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన రావాల్సిన అవసరం చాలా ఉందన్నారు. బ్లడ్ క్యాన్సర్, బ్లడ్ డిజార్డర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ పూర్తిగా నయం చేయడమే కాదు, బియంటి ద్వారా పేషంట్స్ పూర్తి ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చు అని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ ద్రవ్య క్యాన్సర్ అని కూడా పిలుస్తారన్నారు. ఇది రక్తం, ఎముక మజజ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అని చెప్పారు. అందులో ల్యుకిమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఉంటాయన్నారు. రక్త క్యాన్సర్ వయస్సు, లింగం లేదా జాతి ప్రజలను అనే బేధం లేకుండా ప్రభావితం చేస్తుందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి 80వేలు కొత్త రక్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయన్నారు. భారతదేశంలో ప్రతి 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందన్నారు. ప్రతి 20 సెకన్లకు భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్‌తో ఎవరైనా మరణిస్తున్నారని చెప్పారు.. భారతదేశంతో పాటు తెలంగాణ అంతటా బ్లడ్ క్యాన్సర్ సంభవం పెరుగుతూనే ఉందన్నారు.. యశోద హాస్పిటల్స్ కొనసాగుతున్న పరిశోదన, అన్ని ఆధునిక చికిత్సల లభ్యతతో, అధిక విజయాల రేటును సాధిస్తున్నమని చెప్పారు. ఈ చికిత్సలు గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్నప్పటికీ ఇప్పుడు మరింత ప్రభావంతంగా మారాయన్నారు. ఈ మధ్యకాలంలోనే హుస్నాబాద్ చెందిన మురళి యశోదలో ఎఎంఎల్ అనే బ్లడ్ క్యాన్సర్‌కి చికిత్స తీసుకొని పూర్తి ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. అదేవిధంగా మరో చిన్నారి కూడా క్యాన్సర్‌కి చికిత్స పొంది ప్రస్తుతం మంచిగా చదువుకుంటుందన్నారు... అన్ని రకాల క్యాన్సర్లకు యశోధ హాస్పిటల్స్ అధునాతనమైన చికిత్స అందిస్తూ పేషంట్స్ ప్రాణాలను కాపాడుతున్నామని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో డాక్టర్లు, యశోధ హాస్పిల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తీసుకునే నియంత్రణ చర్యల్లో భాగంగా మున్సిపల్ శాఖ సమన్వయంతో, ప్రస్తుతానికి రెండు చోట్ల, ఒకటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ ప్రాంతం కాగా(కలెక్టర్ క్యాంపు ఆఫీస్ ఎదురుగా గల), మరొకటి పాత మున్సిపల్ బిల్డింగ్ ప్రాంతాలను పార్కింగ్ స్థలాలుగా గుర్తించి మార్కెట్‌కు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్ కొరకు కేటాయించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, మాజీ సివిల్ సప్లై చైర్మన్ ఖరీముల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా మాంగళ్య షాపింగ్ మాల్ వరకు ఉన్న రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. కాదని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైన జరిమానాలు విధించబడతాయని ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ స్వామి, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# జీయర్ స్వామి చేతుల మీదుగా లెజియన్ మెషీన్ ప్రారంభం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రేకుర్ధి కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో రూ.37లక్షలు ఖరీదు చేసిన లెజియన్ ఫాకో మెషిన్‌ను బుధవారం శ్రీ త్రిదండి చిన్న శ్రీరామన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి వారు ఆసుపత్రిలోని ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు, వైద్యులకు మంగలశాసనాలను అందజేశారు. ఆసుపత్రి పరిశుభ్రత పట్ల సిబ్బందిని అభినందించారు. అనంతరం వచ్చిన భక్తులకు మంగలశాసనలను అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదురు సురేష్, కోశాధికారి, బొమ్మ పవన్, ట్రస్ట్ సభ్యులు మురళీధర్‌రావు, కోల అన్నారెడ్డి, రాజిరెడ్డి, వెంకటేశ్వర్ రావు, కోదండ రాములు, మోర బద్రేశం, సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# నిర్లక్ష్యం వీడండి

**- రాత్రింబవళ్లు కష్టపడండి - పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయించండి**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖ అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీ రాజ్ ఈఈ, ఏఈలు, డీఈలతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పెండింగ్ సీసీ రోడ్ల నిర్మాన పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిధులు ఉన్న నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని బాధ్యతయుతంగా మెలగాలని సూచించారు. మార్చి 31 లోగా పనులు పూర్తి చేయకపోతే నిధులు లాప్స్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిధులు ఉండి కూడా పనులు చేయకపోవడం సరైంది కాదని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి రెండు, మూడు రోజుల్లో పెండింగ్ సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం రాత్రిలోగా పెండింగ్ పనుల వివరాలను అందించాలని పేర్కొన్నారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డిఓ శ్రీధర్, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, ఆయా మండలాల పీఆర్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బుర్ర స్వరూప-రవి గార్ల కూతురు వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాలకేంద్రం అధ్యక్షుడు గూళ్ళ రవి సమక్షంలో బుధవారం రోజున పుస్తె మట్టెలు అందజేసినట్లు సూపూర్‌వైజర్ రవి తెలిపారు. అధ్యక్షులు గూళ్ళ రవి మాట్లాడుతూ కేంద్రంలో పాలు పోసే ఉత్పత్తిదారులకు డైరీ నిబంధనల మేరకు కుటుంబంలోని కూతురు వివాహానికి ఈ పుస్తెమట్టెల అందజేసే సదుపాయంతో బాటు సభ్యులకు ఇతర రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గేదెలు, ఆవుల కొనుగోలుకు కూడా ప్రత్యేక రుణాలు ఇవ్వబడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బాలయ్య, నరేందర్ సింగ్, రాజయ్య. నాగరాజు, సదయ్య, చంద్రయ్య, రవీందర్, రాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ధర్మేంధర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బాధలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఎండిపోయిన పంట పొలాలను బుధవారం వివిధ మండలలో రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల కానీ, పంటల పట్ల గాని అవగాహన లేకుండా కనీసం వ్యవసాయం మీద ముందు చూపు లేక సరైన టైంకు పంట పొలాలకు నీళ్ళు వదలకు ఎండిపోయాయని అన్నారు.



# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు గ్రామాలు

వీణవంక, ప్రభాత వార్త:

గ్రామ దేవతలకు పల్లెలు నిలయాలని, సంస్కృతి సంప్రదాయాలకు గ్రామాలు ప్రతిబింబాలు అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాల పల్లి, చల్లూరు గ్రామాల్లోని రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, వేణుగోపాల స్వామి దేవాలయాల్లో జరుగుతున్న ఉత్సవాలతో పాటు చల్లూరు గ్రామంలో పోచమ్మ బోనాలకు హాజరయ్యారు. మామిడాలపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల నడుమ, దేవత మూర్తుల ఆశీర్వాదాలు అందజేస్తూ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లావణ్య రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో మహా అన్నదాన తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యాం సుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ రామోజు



చంద్రమౌళి, కోశాధికారి గుడిపాటి రాజిరెడ్డి, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సుజాత కిషన్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, నర్సింహ రెడ్డి, గణేష్ రెడ్డితో పాటు ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలకు ప్రజలు సహకరించాలి : ఏసిపి శ్రీనివాస్ జీ



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని రామన్నపల్లి, జమ్మికుంట మండలంలోని మడిపల్లి పరిధీలోని గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఆర్‌పిఎఫ్ బలగాలు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పార్లమెంట్ ఎన్నికలు జరగాలని ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు. ప్రశాంత వాతారణంలో ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఫ్లాగ్ మార్చ్ లో సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్ ప్రదీప్, విజయ్ వాసావే ఇన్స్పెక్టర్, జమ్మికుంట సిఐ వరగంటి రవి, ఎస్ఐ రాజేష్, ఏఎస్ఐ లు, స్పెషల్ యాక్షన్ టీం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటల్లో టీ తాగుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపి



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో బుధవారం శంకరపట్నం, కల్వల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాసరపు భద్రయ్య కుమార్తె వివాహానికి అదే విధంగా వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన గాజుల పోచయ్య కుమార్తె వివాహాలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపి వినోద్ కుమార్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలోని టీ టైమ్స్‌లో సేద తీర్చుకునేందుకు హోటల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపి వినోద్ తో పాటు శంకరపట్నం మాజీ జడ్పిటిసి లు, వీణవంక, ఇల్లందకుంట ఎంపిపిలు రేణుక తిరుపతి రెడ్డి, పావణి వెంకటేష్ లతో కలిసి వీణవంక మండల నాయకులతో స్థానిక సమస్యలపై ముచ్చటిస్తూ టీ తాగారు.

## బిఎస్పి జిల్లా అధ్యక్షునిగా దొడ్డే శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:



మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశంలో బిఎస్పి జిల్లా అధ్యక్షునిగా దొడ్డే శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నియమించారు. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొడ్డే శ్రీనివాస్ ను బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2007లో బహుజన సమాజ్ పార్టీలో చేరిన ఆయన జిల్లా ఉపాధ్యక్షుడిగా, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షునిగా, ఇంచార్జీగా పనిచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పనిచేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ అంకని భానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -మెటుపల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:-

పెరుగుతున్న పరిజ్ఞానంతో సైబాలు నేరాలు అధికంగా అవుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు అన్నారు. మండలంలోని డబ్బా గ్రామంలో మంగళవారం రాత్రి పోలీస్ కళ బృందంచే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక రుగ్మతలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మూడ నమ్మకాలు, గంజాయి నిర్మూలన వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సామాజిక రుగ్మతల పట్ల ప్రజలు కనువిప్పు పొందాలని సూచించారు. సైబర్ నేరాల్లో ఓటిపిలు చెప్పడం వల్ల మన ఖాతాలో ఉన్న డబ్బులు మాయమవుతున్నాయని ఎలాంటి ఓటిపిలు అడిగినా చెప్పవద్దని ఆయన సూచించారు. బైక్ పై వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని, వాహనంకు సంబందించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మూడనమ్మకాలు వల్ల చాలామంది ఇబ్బందుల పాలవుతున్నారని వాటిని నమ్మవద్దని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు ఎక్కువగా గంజాయికి అలవాటు పడుతున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లల్ని గమనించాలని ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని మీ పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. అనంతరం డిఎస్పితో పాటు సిఐ,ఎస్ఐలను మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ శాలువాతో సత్కరించారు. ఆయనతోపాటు మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్సై అనిల్, మాజీ సర్పంచులు లింగంపల్లి గంగాధర్, పుప్పాల నర్సయ్య, దేశెట్టి జీవన్, గోపి రాజేందర్, సుంకరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయునికి ఎమ్మెల్యే, మాజీ ఎంపి పరామర్శ



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రం ఈనాడు దినపత్రిక పాత్రికేయుడు గెల్లు శ్రీనివాస్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపి వినోద్ కుమార్ లు బుధవారం వీణవంకలోని తన స్వగృహంలో ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఈనాడు దినపత్రిక పాత్రికేయుడు శ్రీనివాస్ ను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బుధవారం సెల్‌ఫోన్ ద్వారా పరామర్శించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ రాజారామ్ అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య

తంగళ్ళపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-



తంగళ్ళపల్లి మండలం ఓబులాపుర్ గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ, మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామములో మంచి నీటి సమస్య ఉండడము వలన ప్రైవేట్ బోర్ ద్వారా సరఫరా చేస్తున్నా బోర్‌ను ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలోని కంపోస్ట్ షెడ్డూ, నర్సరీ, మంచినీటి ట్యాంకులను సందర్శన చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మరియు ఎంపిఓ జోగం రాజు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### తల్లిదండ్రులకు, కళాశాలకు గొప్ప పేరు తీసుకు రావాలి

### గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు గొప్ప పేరు తీసుకు రావాలని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి స్వరూప గార్డెన్స్‌లో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తుంచుకోవాలని, ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఇటీవల మారేడుగొండ గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో పాల్గొన్న 50 మంది వాలంటీర్లకు, శాతవాహన యూనివర్సిటీ నిర్వహించిన వికల్ప, ప్రేరణ, అరోహణ 2024 కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 53 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేటీ బచావో... బేటీ పడావోపై అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో బేటీ బచావో... బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ అభినయ్ మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన, లైంగిక అభ్యాసంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. డిపిహెచ్ఎన్ఓ దొరుకమ్మ ఆడ పిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత, రుతుక్రమం, పోషక విలువలను గురించి వివరించారు. హెల్త్ ఎడ్యూకేటర్ మధుసూదన్‌మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి, సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా మహిళా సాధికారత కేంద్రం జీఎస్ స్వప్న మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.నరసింహా చారి, ఎస్ఓ సాలమ్మ, టిఓ దత్తాద్రి, టెక్నికల్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.



# అభ్యర్థిని మార్చే వరకు పోరాటం ఆగదు

### రాష్ట్రంలో 80లక్షల మాదిగల మనోభావాలను దెబ్బ తీశారు

### కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ కార్యాలయానికి తరలిన మాదిగ శక్తి నేతలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని, మాదిగకే పార్లమెంట్ టిక్కెట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీ కార్యాలయానికి మాదిగ శక్తి నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ, మాదిగ దండోరా, మాదిగ జెఎసి, మాదిగ శక్తి ఆధ్వర్యంలో జిల్లా ననుంచి రెండు వందల మంది నాయకులు, మహిళలు తరలి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్రంలో 80లక్షల జనాభా కలిగిన మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తూ కేవలం ఒకే కుటుంబానికి చెందిన వారికి రాజకీయంగా అవకాశాలు ఇవ్వడమంటే యావత్తు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చారని, అలాంటిమాదిగలను నేడు రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని, తాడో పేడో తేల్చుకోవడానికి ఢిల్లీకి బయలు దేరామని ఎఐసిసి కార్యాలయం ముందు తమ గొంతును వినిపిస్తామని తప్పకుండా అభ్యర్థిని మార్చే వరకు మా పోరాటం ఆగదని బొంకూరి సురేందర్ సన్నీ స్పష్టం చేశారు.

## రాజీవ్ హైవేపై సర్వీస్ రోడ్ల పని ప్రారంభం

### ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక శ్రీనగర్ కాలనీ, ప్రశాంత్ నగర్‌లలో రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న సైన్ బోర్డులు, హోర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన బోర్డులను, ఆక్రమణలను రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస రావు ఆక్రమణల తొలగింపు పనులను పర్యవేక్షించారు.



## పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్‌కు రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ కౌన్సెలింగ్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్ మార్పులో భాగంగా మానవీయకోణంలో రౌడీ షీటర్స్ మార్పు కోసం కౌన్సెలింగ్ నిర్వహించి, ఒక అవకాశం ఇస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిపిమాట్లాడుతూ నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంలో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలని, నేరస్తులు తొందర పాటులో నేరాలుచేఇన సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల నుంచి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

### పెద్దపల్లి చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

సినీ నటుడు కొణిదెల రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి చిరంజీవి యువత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంగీత థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా చిరంజీవి యువ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యా సాగర్ రావు, జిల్లా రక్తనేత్రదాన కన్వీనర్ సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్‌లు హాజరై రామ్ చరణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో చిరంజీవి యువత ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, అభిమానులతో కలిసి వారు రక్తదానం చేశారు. పెద్దపల్లి జిల్లా మెగా అభిమానుల పక్షాన రామ్ చరణ్‌కు ఈ సందర్భంగా విద్యా సాగర్ రావు, రాజ్‌కుమార్ గౌడ్‌లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి రాజయ్య, కొడపత్రి శ్రావణ్, గంగుల రాజు, పెర్క నీరజ్, అర్కుటి సతీష్, పొలవేని శ్రీశైలం, పాంపాటి శ్రీకాంత్, మల్లోజుల సంతోష్‌తోపాటు చిరంజీవి యువత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ నగర్‌లోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామ, లక్ష్మణ సహిత హనుమాన్ పంచ లోహ ఉత్సవ విగ్రహ చర ప్రతిష్ట, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 6గంటలకు ప్రాథకాల పూజ, ఆరాధన, ఉదయం 9గంటలకు మూర్తి కుంభ ఆరాధన, అగ్నిప్రతిష్ట, మూల మంత్ర హోమం, నవగ్రహ హోమం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు నిత్య హోమం, ఫల పుష్ప ధాన్య శయ్యాది వాసం, అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలను నిర్వహించారు. నేడు గురువారం ఉదయం 7గంటలకు హోమం, మహాపూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ స్వామి నేత్ర ఉన్మలనం, నవగ్రహ ప్రతిష్ట, తదుపరి 108 అష్టోత్తర శత కలషాభిషేకం, కుంభ ప్రోక్షణ, శాంతి కల్యాణం, అనంతరం తీర్థ ప్రసాద గోష్టి, వేద ఆశీర్వచనం, స్వస్తి, మధ్యాహ్నం ఒంటి గంటకు మహా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించబడుతనని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## అధికారులకు ఇఫ్తార్ పార్టీ ఇచ్చిన అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పని చేసే ముస్లిం, రెవెన్యూ అధికారులకు అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దంపతులు పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దంపతులు అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమ నాయక్, రంగయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.



# రజకుల స్థలంలో ఐకేపి సెంటర్ కేటాయించవద్దు

**- తమ స్థలం తమకే కావాలని రజకుల ఆందోళన**

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలోని రజకుల స్థలంలో ఐకెపి సెంటర్‌ను ఏర్పాటు చేయవద్దని తమకు కేటాయించిన స్థలం తమకే కావాలని పలువురు రజకులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ మేరకు నిజాం కాలంలో రజకులు చేసిన సేవలను గుర్తించి అప్పటి కాలంలోనే తమకు సర్వేనెంబరు 210/4/7 లో 30 గుంటల స్థలాన్ని కేటాయించారని స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిని ఐకెపి సెంటర్‌కు కేటాయించాలని ప్రతిపాదించడాన్ని తాము పూర్తిగా వ్యతిరేఖిస్తున్నామని వారు తెలిపారు. తక్షణమే తన భూమి తమకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే రజకుల సంఘం ఆద్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భూత్కూరి సాయికిరణ్, సంఘం అద్యక్షులు భూత్కూరి తిరుపతి, నాయకులు భూమయ్య, తిరుపతి, శంకరయ్య, మల్లయ్య, శ్రీనివాస్, శ్రావణ్, పవన్, సాయికుమార్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రి చేయ్యడమే ప్రతి కార్యకర్త లక్ష్యం

**-రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో**
**-కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి**
**-గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలి**

మెటుపల్లి అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త:-

రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. 2022 వరకు దేశములో ఉన్న పేదలందరికీ ఇల్లు కట్టిస్తామని గత ఎన్నికల్లో బిజెపి చెప్పిన మాట తప్పిది, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద్ర ఎక్కడ ఇల్లు కట్టిచ్చారో భాజపా నేతలు చెప్పాలి, బిజెపి, విఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కులేదు అని అంటున్న టీపీసీసీ ఫిషెర్మన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రుత్త నారాయణ. ఈ రోజు టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు గారి నివాసంలో టీపీసీసీ పిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశాం అన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారు మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం-మహిళలకు వడ్డీలేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రుత్త నారాయణ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరంలో తెలంగాణ ప్రజల ఆస్తులును దోచుకున్నా బిఆర్ఎస్, బిజేపికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల కరెంట్, మహిళలకు రూ. 500 గ్యాస్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళు, సీఎం రేవంత్ రెడ్డి గారు దైవ సన్నిదిలో ఇండల్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నియోజక వర్గానకి 3500 ఇల్లు మంజూరు చేశామని కేసిఆర్ బారాసను ఓడించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకునాౢఉ. అందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేశాం మాది ప్రజా ప్రభుత్వ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని 2022 వరకు దేశంలో ఉన్న ప్రతి పేదవారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కడ ఇల్లు కట్టించారో భాజపా నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి 2022 నాటికి రైతుల అద్యాయం రెట్టింపు చేస్తామని మోడీ హామీ ఇచ్చారు. కానీ పెట్టుబడి లేక లక్షల మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. కనీస మద్దతు ధర కోసం డిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం రైతులపై తుపాకుల తూట పేల్చింది రైతులను బలితీసుకుంది బాజపా ప్రభుత్వం కదా ఒక్కసారి దేశ ప్రజలు ఆలోచన చెయ్యాలి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి వార్షిక ఉత్సవం

**-వేదమంత్రోత్సరణ మధ్య సాగిన యజ్ఞం**
**-అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**
**-ఆలయ శిఖరాలకు సుగంధ దవ్యాలతో అభిషేకం**
**-అష్టదిక్పాలకులకు బలిహరణ మహోత్సవం**
**-యజ్ఞం పూర్ణాహుతి, భక్తులకు అన్నదాన కార్యక్రమం**

మెటుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:-

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 28వ వార్షిక ఉత్సవాలు కనుల పండగ జరిగాయి. బుదవారం ఆలయ వ్యవస్థాపకులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే,





బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు సరోజమ్మ దంపతుల అద్వర్యంలో 1996 సంవత్సరంలో కల్వకుంట్ల పాపారావు సత్తమ్మల జ్ఞాపకార్థం నిర్మించిన దేవాలయం అయ్యప్ప స్వామి ఆలయం ఈ ఆలయం నిర్మించి 28 సంవత్సరాలు కావడంతో ప్రతి సంవత్సరం హోలీ సమయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. యజ్ఞ అర్చకులు నారబట్ల హరిప్రసాద్ శర్మల కరకములచే ఆలయంలో ములవిరాట్‌లకు పంచామృత అభిషేకాలు నిర్వహించి 108 పాదులతో ఆలయంలో ఉత్సవ మూర్తులు గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి, సంచముఖ ఆంజనేయస్వామి వారి విగ్రహలకు అభిషేకం నిర్వహిచారు. అనతరం యజ్ఞం చేసి అష్టదిక్కుల్లో బలిహరణ కార్యక్రమం బాజాబజంత్రిలతో నిర్వహించారు. సుగంద ద్రవయ్యలతో ఆలయ గోపురంకు అభిషేకం చేసి, యజ్ఞ పుర్ణహ్యూతి చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక హారతులు ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అద్యక్షుడు కోట బుచ్చి గంగధర్, నాయకులు రాణవేణి సత్యనారాయణ, అంగడి పురుషోత్తం, గురుస్వాములు మంత్రి అంజయ్య, దొమ్మటి ప్రవిణ్, అంకతి భరత్ కుమార్, కున గోవర్ధన్,



# చొప్పదండి వార్త



## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సిఎస్ఐ చర్చీ సమీపములో కొత్తూరి హన్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా చేయూత వేల్ఫేర్ ఆసోసియేషన్ ఆర్థిక చేయూతనందించి మానవత్వాన్ని చాటుకుంది. కొత్తూరి హన్మమ్మ కుటుంబం ఆర్థికంగా లేకపోవడంతో చేయూత వేల్ఫేర్ సభ్యులు అంత్యక్రియల కోసం మూడువేల రూపాయల నగదును అందించి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో చేయూత వేల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్ట కుమార్, మహ్మద్ చాంద్‌పాషా, దూడం ఈశ్వర్, గంగురాజు, పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారిని పట్టణానికి చెందిన పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా సాయిబాబా ప్రథమ వార్షికోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ప్రధాన ఆలయం ప్రథమ వార్షికోత్సవం ఆలయ ట్రస్టు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. పట్టణంతో పాటు పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులైనారు. అనంతరం నగర సంకీర్తన హోమం పల్లకిసేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, ఆలయ కమిటి చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లికార్జున్, పలువురు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## డిటిసీ లో చలివేంద్రం ప్రారంభం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

వేసవి కాలం ధృష్ట్యా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో డిటీసీ పురుషోత్తం బుధవారం చలి వేంద్రాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎంవిఐ లు అభిలాష్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## నేడు రాజన్న లగ్గం...



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ వైభవం జరుగనుంది. ఆలయంలో జరిగే స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం ధ్వజారోహణం ఎదుర్కొల్లు తర్వాత 10గంటల యాభై నిమిషాలకు అద్దాల మండపం నందు ఆది దంపతుల కల్యాణ మహోత్సవాన్ని స్థానాచార్యులు భీమశంకర శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ప్రధాన హోమ సప్తపది, లాజా హోమం, ఔపాసనం, స్థానిక జంగమయ్యలతో శరభ గజ్జెల కార్యక్రమంతోపాటు బలిహరణం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు పెద్ద సేవలో ఆది దంపతులను అందంగా అలంకరించి పట్టణంలోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించనున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ



చందుర్తి, ప్రభాతవార్త.

అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్‌శాడీ కేంద్రాల్లో గర్భవతులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనం, జన్మదిన వేడుకలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అంగన్‌శాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందని అన్నారు. అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల రిజిస్టర్‌లను పరిశీలించారు. పిల్లల ఆట పాటలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, గస్కంటి రేణుక, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

చందుర్తి, ప్రభాతవార్త.

మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్యారం లక్ష్మినారాయణ అన్నారు. చందుర్తి మండలంలోని కట్టలింగంపేట గ్రామంలో కాదాసు రవి ఇంటి ప్రహారీని ఆనుకొని గత కొన్ని రోజులుగా మొలచిన అరుదైన జాతి పుట్ట గొడుగుపై అపోహలు రావడంతో దాన్ని తవ్వి తీశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్ మాట్లాడుతూ భూమిలో నుంచి పొడుసుకొచ్చిన ఆ చెట్టును అరుదైన జాతి పుట్టగొడుగని నిపుణుల ద్వారా తెలుసుకొని నిర్ధారించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతంలో దీన్ని ఉప్పలంగా భావిస్తుంటారు. ఇది ఇంటి ఆవరణలో మొలవడం వల్ల ఇంట్లో ఏదో ఆశుభం జరుగుతుందని భయపడుతారని, దీన్ని తీసివేయడానికి క్షుద్ర పూజలు కూడా చేస్తుంటారు. సైన్స్ అభివృద్ధి చెందిన నేటి కాలంలో ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. దీని వల్ల ఎలాంటి అనర్ధం, నష్టం జరగదు. భూమిలో ఎక్కడైతే చెదలు లేదా సెల్లోజ్ వంటి పదార్థం ఎక్కువ ఉత్పత్తి లభించిన చోట సహజంగానే పుట్ట గొడుగులు చేయి, కాలు వంటి ఆకారంలో మొలుస్తుంటాయి. నేటి ఆధునిక కాలంలో సైన్స్‌తోని విశ్వంలోని అనేక విషయాలను తెలుసుకోగలుగుతున్నాం. కావునా ఇలాంటి పుట్ట గొడుగులను చూడి భయ పడవద్దు. దీని పట్ల ఉన్న మూఢ నమ్మకాలు వీడి శాస్త్రీయంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో జోగాపూర్ యువకుడు



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు మాక్యల పర్శ రాములు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. పర్శ రాములు మండలంలోని నిరుపేదలకు తనవంతు చేయూతనిస్తూ ముందుకు సాగుతున్నారు. మూడపల్లి పల్లె దవాఖానాలో బిపి మిషన్ లేకపోవడం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని బుధవారం బిపి మిషన్ అందజేశారు. సనుగుల గ్రామంలో శనిగరపు తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా రెండు రోజుల క్రితం 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. అలాగే ఇటీవల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పర్శ రాములును మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంటి దాసు, వట్టి మల్ల రవి, నీరటి ప్రసాద్, సంటి నవీన్, నరేష్, పెంట శ్రీకాంత్, కాంతారావు, నరేష్ తదితరులున్నారు.

## పోచమ్మ బోనాల పండుగలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం పాల్గొన్నారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిస్తే పోచమ్మకు బోనాలు సమర్పిస్తామని కట్టలింగంపేట గ్రామస్తులు మొక్కుకోగా బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఇంటికొక బోనాన్ని డప్పు చప్పుల్లతో, బైండ్ల వారి నృత్యాలతో పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన గెలుపులో భాగస్వామ్యమైన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కట్టలింగంపేట గ్రామాన్ని ఎప్పటికీ మరిచిపోనన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతాసుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు అంజన్ రావు, దశరథం, నరేష్, వారి రమేష్, మనోహర్, ముద్దాల రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్రిగడ్డ పోచమ్మ ఆలయంలో కూడా ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, సంతపురి బాలు, ఇందూరి మధు, దారం హన్మంత రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక మహిళ మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన మణెమ్మ కడుపునొప్పి భరించలేక గడ్డి మ ందు సేవించి మృతి చెందినట్లు కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్‌యాదవ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతురాలు కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుందని అప్పులు ఎక్కువ తీర్చే మార్గం లేక దానికి తోడు కడుపునొప్పి భరించలేక చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గడ్డి మందుసేవించి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మామ సాయిలు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



చందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా పని చేసిన మారం హన్మండ్లు పదవీ విరమణ కార్యక్రమం బుధవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు హన్మండ్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిని కలిసిన మాజీ సర్పంచ్‌లు



చందుర్తి, ప్రభాతవార్త.

కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను చందుర్తి మండల మాజీ సర్పంచ్‌లు బుధవారం కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో వినోద్ కుమార్‌ను గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కమలాకర్ రావు, దుమ్ము అంజయ్య, లింగంపల్లి కరుణాకర్, అంబిరి కల్పన నరేష్, రాపల్లి గంగాధర్, రమ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందించిన సేవల ఫలితమే ఎమ్మెల్యే పదవి

### - ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, మార్చి 27 - ప్రభాతవార్త:

ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితంగా తనని ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని చాతకొండ హమాలీకాలనీలో గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడికి ప్రరజాదరణ లభిస్తుందని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశారని అన్నారు. అహంకారంతో విర్రవీగే నాయకున్ని, ప్రజా ప్రతినిధిని అజనం ఆదరించారని అనఆర్నరు. పేద ప్రజలు, కార్మికులు, కర్షలకోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షనమే వహిస్తుందని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిష్కారం కోసం అనునిత్యం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికార పార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే. సారయ్య, వాసిరెడ్డి మురళి, ఎలుక రామారావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్‌లు పాల్గొన్నారు.

# మంథని బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా హరిబాబు

- పదవసారి ఎన్నికైన హరిబాబు

మంథని - ప్రభాతవార్త

మంథని బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా కెవిఎల్ఎన్ హరిబాబు ఎన్నికైనారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో హరిబాబు అధ్యక్షునిగా ఎన్నికకాగా ప్రధానకార ్యదర్శిగా ముస్కుల సహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా రఘోత్తంరెడ్డి, సహాయకార్యదర్శిగా విజయ్‌కుమార్, కోశాధికారిగా ఆంజనేయులు, లైబ్రరీ కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, సాంస్కృతిక కార్యదరి ్శగా కటుకం శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాగా మంథని బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా హరిబాబు ఎన్నికకావటం ఇది పదోసారి కావటం విశేషం. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

# ఉనికిని కొల్పోతామనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఉనికిని కొల్పోతామనే భయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ సర్కారు చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని, దాని వల్ల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మనుగడ కొల్పోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపరిహారం పేరిట విమర్శలు చేస్తుందని అన్నారు. ముస్తాబాద్ మండలంలో అకాల వడగళ్ల వానతో చేతి కాడికి వచ్చిన పంటలు నష్టపోయిన రైతులు పుట్టెడు దుఃఖంలో ఉంటే, కనీసం పంటలను పరిశీలించని సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద రోజులలో అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో పంటలు నష్టపోయినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏరియల్ వ్యూ అంటూ హెలికాప్టర్‌లో తిరగడం తప్ప రైతులకు నష్టపరిహారం అందించిన పాపాన పోలేదని అన్నారు. జడ్పిటిసి గుండం నర్సయ్య మాట్లాడుతూ పంటలు వడగళ్ల వానకు నష్టపోయాయని తెలియగానే సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి నష్టపోయిన పంటలను అంఛనా వేసి ఎంత మేరకు పంట నష్ట జరిగిందో సర్వే చేయించి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పది వేల పరిహారం అందిస్తామని



హామీ ఇచ్చారని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తామని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ బూటకపు మాటలు, బిజెపి మత చిచ్చు మాటలను నమ్మి మోసపోవద్దని, 100 రోజుల పాలనను చూసి, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. సమావేశంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎస్సీ, బిసి సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్, తాళ్ల విజయ్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భాను చందర్, చీకోడు, మోర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, కుమార్, సీనియర్ నాయకులు వెల్మల రాంరెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, మదను అనిల్, కరుణాకర్, వేణు రావు, శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులున్నారు.

# వివాహావేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు



మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలో బుధవారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పలు వివాహా వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని శివకిరణ్ గార్డెన్స్‌లో శ్రావణి భవదత్త వివాహా వేడుకల్లో, అదేవిధంగా మహాలక్ష్మి గార్డెన్స్‌లో శ్రావణి సాయికిరణ్, ఎక్లాస్‌పూర్‌లో మోత్కూరి సాగర్‌గౌడ్, మనీషా వివాహా వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొంద శంకర్, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# క్లాత్ కటింగ్‌పైన మహిళలకు శిక్షణ



మంథని - ప్రభాతవార్త

మహిళా సాధికారతలో భాగంగా మంథని మండల కేంద్రంలోని గౌతమి మండల సమైఖ్య కార్యాలయంలో మహిళా సాధికారతలో భాగంగా బుధవారం మహిళలకు క్లాత్ కటింగ్‌పైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మహిళలకు డిజిటల్ ఫైనాన్షియల్ ,లిటరసీ, సైబర్ సెక్యూరిటీ, జెండర్ సమానత్వం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సునంద, ఏపిఎం పద్మ, సిసిలు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయం ప్రారంభం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అజయ్ కన్స్ట్రక్షన్స్ అండ్ ల్యాండ్ సర్వేయింగ్ అండ్ ప్లానింగ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసిలు చొప్పరి సదానందం, నాగినేని జగన్మోహన్ రావులు హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. పోతారం గ్రామానికి చెందిన సీనియర్ వాస్తు పండితులు సంగె వెంకట్రాజం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రలయాన్ని ప్రారంభించిన, అభినందనలు తెలిపారు. బిల్డింగ్ డిజైన్స్, ఇంజనీరింగ్ ప్లాన్లు, ల్యాండ్ సర్వేయింగ్ తదితర సేవలను ఈ కార్యాలయం ద్వారా అందించడం జరుగుతుందని ప్రొప్రైటర్లు అన్వేష్ తెలిపారు.

# ఉగాది పురస్కారం అందుకున్న సతీష్ యాదవ్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు నర్ర సతీష్ యాదవ్ ఉగాది పురస్కారం అందుకున్నాడు. ఒగ్గు కథలను వేదికలపై ఇచ్చి సతీష్ ప్రేక్షకులను అలరించి మన్ననలను పొందారు. ఒగ్గు కథ కళాకారులు బిట్వీన్ డ్యాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో పెద్దపల్లిలో జరిగే అవార్డులో ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నారు. సతీష్‌కు అవార్డు ప్రకటించడం పట్ల శుభాకాంక్షలు తెలిపి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట



జూలపల్లి,ప్రభాతవార్త :

శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి కుమ్మరికుంట గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ చతుష్కుండాత్మక త్రిరాత్ర ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని,శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తమ్మడవేన మల్లేశం యాదవ్,మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్,ధూళికట్ట సింగిల్విండో చైర్మన్ పుల్లూరు వేణుగోపాలరావు,జూలపల్లి మాజీ సర్పంచ్ ధారబోయిన నర్సింగ్‌యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి,ఓరుగంటి రవీందర్‌రావు,దారవేణి మహేందర్,దొడ్ల రాజేశం,కుంట రాజేశ్వర్‌రెడ్డి,గొట్టుముక్కల రవీందర్‌రెడ్డి,తీగల శ్రీకాంత్‌గౌడ్,పొన్నం రమేష్‌గౌడ్,చొప్పదండి నరేష్,కామరాజు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా దుండే రాజేందర్ నియామకం

మంత్రి, ఐఎన్‌టియుసి నాయకులకు కృతజ్ఞతలు

ముత్తారం, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి ఓసిపి 2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి దుండే రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సింగరేణి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2లో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న దుండే రాజేందర్ కాంగ్రెస్, ఐఎన్‌టియుసిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నందుకు గాను ఆయనకు పదవీ అప్పగించినట్లు కోట



రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు, ఐఎన్‌టియుసి నాయకులు దుండే రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# బీరన్న కొలుపు కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు

- ఒగ్గు కథను వీక్షించిన దుద్దిళ్ల శ్రీను బాబు



కాటారం, మార్చి 27, ప్రభాతవార్త

అందరికి సకల శుభాలు కలిగి, బీరన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న స్వామిని కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో గల బీరన్న కొలుపు కార్యక్రమంలో శ్రీను బాబు యాదవ కులస్తులతో కలిసి పాల్గొన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండి, పాడి పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలి అని బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దుద్దిళ్ల శ్రీను బాబు వెల్లడించారు. అనంతరం ఒగ్గు కథ ను స్థానిక ప్రజలతో మమేకమై ఒగ్గు కథ ను శ్రీను బాబు వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరితో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, యాదవ కులస్థులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 27, ప్రభాతవార్త



హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాటారం మండలం విలాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అందె సత్యనారాయణ భార్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వైభవంగా నాభిశీల, జీవధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:



మండల పరిధి గోపాలపురం గ్రామంలో గ్రామకమిటి ఆధ్వర్యంలో శీతలపరమేశ్వరి (నాభిశీల) పునఃప్రతిష్టతో పాటు ఆలయాల జీవధ్వజస్థంభ మహోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పెద్దపండుగ వాతావరణం సంతరించుకుంది. గ్రామంలో యాగశాలలు నిర్మించి వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందం గ్రామప్రజలచే ప్రత్యేక పూజలు, హోమాలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు భక్తి శ్రద్దలతో గతరెండు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుంది. ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయస్వామి, శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయాలలో జీవధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎంపి మాళోత్ కవిత, ఇల్లందు మాజీఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీఎంపి పోరిక బలరాంనాయక్, ఎంపిపి భట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిటిసిలు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి, భారతీయ జనతాపార్టీ ఎంపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, జిల్లా మండల నాయకులతో కలిసి వేర్వేరు కార్యక్రమాలలో ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో పాడిపంటలు, పశుసంపద ప్రజల ధనధాన్యాలు, ఆయురారోగ్యాలతో పిల్లలు అందరు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని గ్రామస్తులు కోరుకున్నారు. అనంతరం గ్రామంలో మహాఅన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు, గ్రామకమిటి, ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జిగా శనిగరపు రాజు

పరకాల, మార్చి 27, ప్రభాతవార్త



బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జిగా శనిగరపు రాజును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బహుజన సిద్ధాంత కర్త మంద ప్రభాకర్ తెలిపారు. నడికూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు పార్టీలో చురుకుగా పనిచేస్తుండడంతో ఆయన సేవలు గుర్తించి పార్లమెంట్ ఇంచార్జిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తనపై నమ్మకంతో పార్లమెంట్ ఇంచార్జిగా బాధ్యతను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తా,బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు.తన నియామకానికి సహకరించి,వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర, జిల్లా అసెంబ్లీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు కైవసం

-12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్

పరకాల, మార్చి 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించబోతుందని 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల ఆధా ర అభిమానులతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విజయంగా వంద రోజుల పాలన పూర్తి చేసుకుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలలో 2 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేశారని అన్నారు.రాష్ట్రంలో మహిళలు రూపాయి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడైనా తిరిగే వెసులుబాటు ఒక రికార్డు అన్నారు.దాంతో పాటు మరో 3 గ్యారంటీలు రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నారని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం కాంగ్రెస్ కు మాత్రమే దక్కుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమై అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో వేల మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారని గుర్తుచేశారు.తొమ్మిదిన్నరేండ్లుగా ఏనాడు డీఎస్సీ మాట ఎత్తని మాజీ సీఎం కేసీఆర్ నిరుద్యోగుల ఆగ్రహానికి గురయ్యారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే 11501 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు.కేవలం మత ప్రాతిపదికన ప్రజల మనోభావాలను ఆసరగా చేసుకొని ఓట్లు దండుకోవాలని బీజేపి చూస్తుందని తెలిపారు.యువతను మతం ఉచ్చులో దింపి సునాయాసంగా ఓట్లు కొల్లగొట్టాలని ఆశతో ఉందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఇస్తున్న గ్యారెంటీలతో పాటు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వీటన్నింటినీ తిప్పి కొడతాయన్నారు.నియోజకవర్గంలో 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల్లో అవినీతి జరిగిందని పథకాన్ని ఆపేశారని,డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం తప్ప సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు.అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఏనాడు మొదటి తారీఖును జీతాలు ఇచ్చిన పాపాన పోలేదని ఆ సమస్యను తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.రాష్ట్రంలో అనుభవజ్ఞులైన పటిష్టమైన మేధావి వర్గం మంత్రులుగా ఉన్నారని ఎవరి పని వాళ్లు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఆయన వైపే ప్రజలందరూ ఉండి కాంగ్రెస్ ను గెలిపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## వీగిపోయిన తాడిచర్ల సొసైటి చైర్మన్ అవిశ్వాసం

- ఉత్కంఠకు తెర

న్యాయం గెలిచింది : చెప్యాల రామారావు

మల్హర్ రావు, మార్చి 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి పై కొనసాగుతున్న ఉత్కంఠకు బుధవారం తెరపడింది. గత నెలలో చైర్మన్ చెప్యాల రామారావుపై పాలకవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా నిన్న బలపరీక్ష నిరూపణకు సమయం కేటాయిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అనివార్య కారణాలవల్ల బుధవారం ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయానికి చేరుకున్న జిల్లా సహకార అధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్న సమయం గడిచే వరకు కార్యాలయంలో ఎదురు చూశారు. కానీ అప్పటికి సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్టుగా ప్రకటించారు. దీంతో గత చైర్మన్ చెప్యాల రామారావు పూర్తి పదవీకాలంలో కొనసాగనున్నారు,

## నీటి సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో తాగునీటికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వివిధ పనులపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన అన్ని మండలాల్లో గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకి సంబంధించి బోర్లు, చేతిపంపులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మత్తులు, మిషన్ భగీరథ నీటిసరఫరా, తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు నీటి సరఫరాకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ డీఈలు ఈ.సునీత, శ్వేత, చంద్రునాయక్, జీవన్‌ప్రకాష్, శ్రీనివాస్, జిల్లాలోని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

## పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

- బిసి విద్యార్థి సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొమర్రాజు వెంకట్

నేరేడుచర్లటౌన్ మార్చి 27 ప్రభాతవార్త

పెంచిన టెట్ పరీక్ష ఫీజు తక్షణమే తగ్గించాలని బిసి విద్యార్థి సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొమర్రాజు వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడంవల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200, 2 పేపర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేది. కానీ ఇపుడు ఒక పేపర్‌కు రూ.1 వేయి, 2 పేపర్లు రాస్తే 2 వేలు ఫీజు నిర్ణయించడం సరికాదన్నారు. ప్రభుత్వంఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులను తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని హామీకి విరుద్ధంగా అధిక ఫీజు పెట్టి జు దరఖాస్తుల ప్ర క్రియ ప్రారంభం కానున్న నేప ద్యంలో పాత ఫీజునే తీస కోవాలని డిమాండ్ చే ారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయని మే 13న పోలింగ్ జరుగనుండని విధి నిర్వహణ కారణంగా ప్రభుత్వ శాఖ ఉద్యోగులకు పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని వారికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజు ఓటు వేయలేని వారి కోసం ఫారం 12డీలను అందుబాటులో ఉంచామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కోసం ప్రత్యేక నోడల్ అధికారిని నియమిస్తామని అన్నారు. రవాణ సేవలు మీడియా, విద్యుత్ బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆకాశవాణి, రాష్ట్ర మిల్క్ యూనియన్ మిల్క్ కో ఆపరేటివ్ సొసైటీలు ఆరోగ్యశాఖ, ఫుడ్ కార్పొరేషన్ ఆర్టిసి అగ్నిమాపక, సేవలు ట్రాఫిక్ పోలీసు మొదలగు 33 సేవలు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్స్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించే అధికారులందరు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనేల చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులు, 85 సంవత్సరాలు వయస్సు వారు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు 2 పోలింగ్ అధికారులు వీడియోగ్రాఫర్ సెక్యూరిటీ వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేది సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇస్తారని అన్నారు. వ్యక్తిగత వివరాలు ఓటరు గుర్తింపు సమాచారం పోస్టల్ బ్యాలెట్ ఎందుకు కోరుతున్నారో చెప్పాలని రిటర్నింగ్ అధికారి వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయడం జరుగుతందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమి, భీమ్యానాయక్, ఆర్డీవో రమేష్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డిఈవో రమేష్, డిడబ్ల్యూవో లక్ష్మిరాజం, రామ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనంతోనే అందని సాగునీరు

- రైతుల పక్షాన 36గంటల నిరసన దీక్ష చేపడుతాం
- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల పరిహారం చెల్లించాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి
- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో వంద మందికి పైగా రైతుల ఆత్మహత్యలు
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనంతోనే రైతుల పంట పొలాలకు నీరు అందక పంట ఎండిపోయిన రైతులు నష్టపోతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌తో కలిసి మాట్లాడారు. పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని భోజన్నపేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు 25వేల రూపాయలు పంట నష్టపరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పాలని అన్నారు. రైతులు ఎండిపోయిన పంటలను తగల పెట్టుకుంటున్నారని, మరికొంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్ళు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 50 టిఎంసిల నీళ్ల సముద్రంలో కలిశాయని అన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసగించిందని అన్నారు. కౌలు చేసిన రైతులు కనీసం కౌలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు కింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు 15వేల సాయం, రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులు సుఖ శాంతులతో ఉన్నారని, ఏ ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదని, పంట విస్తీర్ణం కూడా జరిగిందని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్నామని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 30వ తేదిన ఉదయం 8గంటల నుంచి 31వ తేదీ సాయంత్రం 6గంటల వరకు 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. రైతు నిరసన దీక్షలో జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజక వర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు తీగల సదయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, సలేంద్ర రాములు, ధర్మపురి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన కొమిరెడ్డి బ్రదర్స్



**మెటుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:** ముత్యంపేట నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించడంలో భాగంగా ప్రభుత్వం జరుపుతున్న కసరత్తుపై ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్‌లు సెక్రటేరియట్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చక్కర పరిశ్రమను తెరిపించడంలో ఎన్ని సవాళ్ళు ఎదురైనా ఈ సంవత్సరం చివరి వరకు తెరిపించి తీరుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో నిజం షుగర్ ఫ్యాక్టరీ తెలిపించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరగా సానుకూలంగా స్పందించారని కొమిరెడ్డి కరంచంద్ తెలిపారు. కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, పార్టీ కార్యకర్తలు న్యాయ సలహాల కోసం తమను సంప్రదించాలని ఈ సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్ కోరారు. వారితో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓటు అనేది ఒక ఆయుధం లాంటిది




**ధర్మపురి, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివాకర్ అన్నారు. ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ధర్మపురి మండల కేంద్రంలో బుధవారం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలపై మైదానం ఆవరణలో ఉదయం వేళలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదటగా ఓటర్లలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల మైదానం నుండి 5కే రన్ ప్రారంభించి పోలీస్‌స్టేషన్ ముందు నుండి గాంధీ, నంది చౌకల మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరు తమ ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన తహశీల్దార్లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

సాగునీటి సమస్య టిఆర్ఎస్ నాయకులు బాధ్యత

గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం అందజేశారా

బాసిరెడ్డి గోవర్ధన్ ఎమ్మెల్యేగా ఉన్న హయంలో శంకర ఫ్యాక్టరీలు మూసివేత

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏనాడైన రుణమాఫీ పంటలు నష్టపరిహారం అందజేశారా అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రబీ సాగునీటి సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందని అన్నారు. అక్టోబర్‌లో ప్రణాళికలు రూపొందించకుండ ఎస్ఆర్ఎస్‌పి నీటిని తరలించడంతో సాగు నీటి సమస్య తలెత్తింది. ఎస్ఆర్ఎస్‌పి నుండి 10 టిఎంసిలు నీరు తరలించడంతో తలెత్తింది. సాగునీటి సమస్యకు నైతికంగా బిఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు తడి ఆరిపోకుండా, చివర వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రాణిక బద్దంగా నీరు విడుదల చేస్తోంది. రైతుల్లో ఆందోళన చెందేలా, హరీష్‌రావు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు. 2023 జనవరితో పోల్చితే 2024 జనవరిలో 10-20 మిలియన్ల విద్యుత్ అధికంగా వినియోగం పెరిగింది. హరీష్‌రావు ఎం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియాలి. గత ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పులపై వడ్డీ రాయితీ పూర్తిగా ఎత్తివేసింది. పంట భీమా పథకానికి నిధులు చెల్లించకపోక పథకాన్ని ఎత్తివేశారు. పదేళ్ల నుండి ఎప్పుడైనా పంట నష్ట పరిహారం చెల్లించారా అని హరీష్‌రావును ప్రశ్నించారు. పదేళ్ల గడిచిన రుణమాఫీ చేయలేదు మీరు కూడా మాట్లాడుతారా అని హరీష్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాలకు సంబంధించి నోటీసులు ఇస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారు. రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. పంట రుణాలకు సంబంధించి రైతులపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దు అని, రైతులు చెల్లించవలసిన రుణాలకు ప్రభుత్వం పూచీకతుగా ఉంటూ, రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతాం. రైతుల పంట రుణాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులు పంట రుణాల చెల్లింపులపై రైతులు ఆందోళన చెందవద్దు. నిజామాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి చక్కెర ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభించారో కూడా తెలియకపోతే ఎలా ఎద్దేవా చేశారు. మెట్‌పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది. కాంగ్రెస్‌పార్టీ. చక్కెర ఫ్యాక్టరిని బిజెపి ఎంపి గోకరాజు గంగరాజు కొనుగోలు చేశారు. ఎంపీగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా మూతబడింది. ప్రతి శాసనసభ సమావేశంలో చక్కెర కర్మాగారం పున: ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తిన అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నకాలంలో సారంగాపూర్ చక్కెర కర్మాగారం మూతబడింది అని గుర్తు చేశారు. ఎవరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారో రైతులు ఏ పార్టీ ఎం చేసింది అని గమనిస్తున్నారు. ఎమ్మెల్సీగా చక్కెర కర్మాగారం పున: ప్రారంభించాలని శ్రీధర్‌బాబు, చైర్మన్‌గా కమిటీ వేసినం. కేంద్రంలో బిజెపి పాలన ఉన్నప్పటికీ పదేళ్లలో ఏమి చేయని అరవింద్ మరోసారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. చక్కెర ఫ్యాక్టరీ పున:ప్రారంభం చేయించే బాధ్యత నాది అని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ జగిత్యాల పర్యటన సందర్భంగా ఆయన ప్రసంగం రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ చేపట్టే చర్యలు తాను తర్జుమా చేశానని గుర్తు చేశారు. రైతుబిడ్డగా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాను. రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతామని, చక్కెర కర్మాగారం పున:ప్రారంభం మద్దతు ధర కల్పన కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసానిచ్చారు. ఈ సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, గిరి నాగభూషణం, కల్లపెల్లి దుర్గయ్య, గుంటి జగదీశ్వర్, చాంద్‌పాషా, రజినీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.